بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **08** సంచిక : **09**

వార్షిక చందా 600/-రూ॥

**02 మార్చి 2023 క్రీ, శ. 09 షాహబాన్ 1444 హి,ఖ. 02 అమాన్ 1402 హి, శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّمَا الۡمُؤۡمِنُوۡنَ
الَّذِیۡنَ اِذَا ذُکِرَ اللّٰہُ
وَجِلَتۡ قُلُوۡبُہُمۡ

**అనువాదం:** అల్లాహ్ జపము చేయబడినప్పుడు ఎవరి హృదయములు భయపడునో వారే విశ్వాసులు.

**(అన్ఫాల్: 03).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## అహ్మదియ్యా కేంద్రం ఖాదియాన్ దారుల్ అమాన్‌లో విజయవంతముగా, శుభప్రదముగా 127వ జల్సా సాలాన నిర్వాహణ.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ జల్సాల ద్వారా ధార్మికం, ఆధ్యాత్మికంతోపాటు సుగుణాలు కూడ అభ్యున్నతి చెందుతాయని తెలిపారు. ఇందుకోసం వారు (అ) చాలా ప్రత్యేక శ్రద్ధను కనబర్చినారు.**

**ఈ లక్ష్య సాధన కోసమే అహ్మదీయులు ఉన్నటు వంటి ప్రపంచంలో ని అన్ని దేశాలలో జల్సా సాలానలను నిర్వహించడం జరుగుతుంది.**

**1891నాటి జల్సాలో 75 మంది, 1892 నాటి జల్సాలో 327 మంది పాల్గొన్నారు.**

**నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం ఎంతగా వర్షిస్తుందనగా ప్రతి దేశంలో వేలాది సంఖ్యలో సభ్యులు పాల్గొనడాన్ని అల్లాహ్ తాలా మనకు చూపుతున్నాడు. ..ఇవి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తాలా చేసిన వాగ్దానాలు మరియు సహాయ సహకారాలకు నిదర్శనాలు కావా?. ఖచ్చితముగా నిదర్శనాలే.**

**ఒకే సమయంలో అన్ని దేశాల వారు నా మాటలను వింటున్నారు, మనలను చూస్తున్నారు. మనం కూడ వారిని చూస్తున్నాము. ఇది కూడ అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తో చేసిన వాగ్దానంను నెరవేర్చడమే.**

**మనం ఈ అనుగ్రహాల నుండి ప్రయోజనాన్ని పొందుతూ, ఆయా లక్ష్యాన్ని నెరవేర్చుటకు తమ వంతు బాధ్యతలను కూడ నెరవేర్చవలసి ఉంటుంది. మనం ఈ జమాఅత్‌లో చేరిన తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాలను, ప్రతిజ్ఞలను నెరవేర్చవలెను. తమలో స్వచ్ఛమైన మార్పును కల్గించుకోవలెను.**

**బైఅత్ నిబంధనలలో నుండి రెండవ బైఅత్‌కు చెందిన నిబంధనలను గూర్చి ప్రస్తావించెదను. ఒకవేళ వాటికి అనుగుణముగా మనం మన జీవితాలను మల్చుకున్నచో మనలో మరియు ఈ ప్రపంచంలో ఒక గొప్ప విప్లవాన్నే సృష్టించవచ్చును.**

**రెండవ నిబంధనలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు 9 చెడులను గూర్చి ప్రస్తావించారు. ఈ చెడులను వీడినచో మానవుడు ఆధ్యాత్మిక పరంగా, సుగుణాల పరంగా ఎంతగానో అభివృద్ధి చెందుతాడు.**

**లజ్నా ఇమాఉల్లాహ్ ఉపశాఖను స్థాపించి నేటికి 100 సంవత్సరాలు పూర్తి అయినాయి. కావున మహిళలు ఈ వంద సంవత్సరాల కాలంలో ఏ స్థాయి మేరకు తమలో మార్పులను తెచ్చుకున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలి.**

**జల్సాలో పాల్గొన్న ప్రతి వ్యక్తి ఏ విధముగానైన జల్సాలో పాల్గొన్నకూడ వారు తమలో ఒక పవిత్ర మార్పును కల్పించుకుంటానని ప్రతిజ్ఞ చేసుకోవాలి. బైఅత్ వాగ్దానాన్ని తమ శక్తి సామర్థ్యముల మేరకు చెల్లించాలి. ఇందుకు అల్లాహ్ తాలా మనందరికి భాగ్యాన్ని కల్గించుగాకా!.**

**ఎం.టి.ఏ ఇంటర్నేషనల్ ద్వారా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇస్లామాబాద్, యు.కే నుండి జల్సాలో పాల్గొన్న సభ్యులను ఉద్దేశించి విశ్వాసభరితమైన ప్రసంగాన్ని ఇచ్చారు.**

(గత సంచిక తరువాత భాగం)

అధ్యక్షుల వారి ప్రసంగం తరువాత తన్వీర్ అహ్మద్ నాసిర్ నాయబ్ నాజిర్ నషరు వ ఇషాఅతు ఖాదియాను గారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా గారి ఈ క్రింది పద్యమును ఎంతో మధుర స్వరంతో చదివి వినిపించారు.

ముహమ్మద్ (స) పర్ హమారి జాఁ ఫిదా హై
కే వో కోఏ సనమ్ కా రహనుమా హై

మొదటి ప్రసంగం:

ఈ సమావేశం యొక్క మొదటి ఉపన్యాసం గౌ॥ ముహమ్మద్ ఇనాము ఘోరి నాజిరు ఆలా వ అమీరు జమాఅతు అహ్మదియ్య ఖాదియాను గారు ఆఁ హజ్రతు సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర జీవనం పై ఉపన్యసించారు. వారి ఉపన్యాస శీర్షిక " శాంతి స్థాపన కోసం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు మరియు హుజూర్ (స) గారి ఆదర్శజీవనం." వారు ఇలా తెలిపారు. ఇస్లాం యొక్క అర్థమే శాంతి, సామరస్యతలను నెలకొల్పడం. ఇస్లాం స్థాపకులు హజ్రత్ అఖ్దసు ముహమ్మదు ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అంతర్జాతియ్య స్థాయిలో శాంతి సామరస్యతలను నెలకొల్పుటకు అవతరించిన సందేశహరులు. గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, శాంతి, సుఖము, ప్రశాంతత వంటివి సాధారణగా రెండు రకాలుగా ఉంటాయి. (1) వ్యక్తిగతమైన శాంతి (2) సామాజిక పరమైన శాంతిభద్రతలు.

వ్యక్తిగత శాంతి, సామరస్యతలు మానవుని స్వభావంపై ఆధారపడి ఉంటాయి. అదే సామాజిక పరమైన శాంతి భద్రతలు కుటుంబం, వీధి, గ్రామము, నగరం, దేశము మరియు ప్రపంచ పరమైన ఆంశాలపై ఆధారపడి ఉంటాయి. వ్యక్తిగతమైన, సమాజిక పరమైన, ప్రపంచ పరమైన శాంతి, సామరస్యతలు కేవలం ప్రకటనలు, నినాదాలతో స్థాపితం కాలేవు. అందుకోసం ఆచరణాత్మక చర్యలు కూడ తీసుకోవాలి. కుటుంబ శాంతి, సామరస్యతల కోసం భార్యభర్తలు ఒకరు మరొకరి హక్కులను తప్పకుండా చెల్లించవలెను. (9వ పేజిలో చదవండి).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ అబుబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి ప్రస్తావన చివరిలో బద్రీ అనుచరుల ప్రస్తావన నేటితో ముగిసింది. కాని కొంత మంది అనుచరులను గూర్చి ప్రస్తావించిన కూడ వారికి చెందిన కొన్ని విషయాలు, కొన్ని వివరణలు తరువాత సమీకరించడం జరిగింది. .....కావున జుమా ప్రసంగాల పరంపరలోనే ఆ అంశాలను కూడ ........ప్రస్తావించాలని నిశ్చయించుకున్నాను. తద్వారా ప్రజలకు కూడ ఈ విషయాలు తెలుస్తాయి. పైగా ఎక్కువ మంది ప్రజలు కూడ వింటారు.

హిజ్రి 2వ సంవత్సరం సఫర్ మాసంలో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్లతో కూడిన ఒక బృందాన్ని తీసుకొని మదీనా నుండి అబ్వా ప్రాంతం వైపు బయలుదేరినారు. ఆ బృందంలో హజ్రత్ హమ్జా రజియల్లాహ్ అన్‌హు కూడ ఉన్నారు. ఈ యుద్ధంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తెలుపు రంగు పతాకమును హజ్రత్ హమ్జా రజియల్లాహ్ తాలా అన్‌హు గారు ఎత్తుకున్నారు.

"హిజ్రి 2వ సంవత్సరంలోని సఫర్ మాసంలో ఖడ్గముతో యుద్ధం చేయుటకు అనుమతి లభించింది. ఖురైషుల హింసత్మాక ఆలోచనలు మరియు వారి భయంకరమైన కార్యక్రమాలకు భిన్నముగా ముసల్మానులను సురక్షితముగా కాపాడుకోవడం కోసం తగిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. అందుకే హుజూర్ (స) ఈ నెలలోనే ముహాజిర్లకు చెందిన ఒక బృందాన్ని తమ వెంట తీసుకొని అల్లాహ్ పేరును ఉచ్చరిస్తూ మదీనా నుండి బయలు దేరినారు.

బదర్ యుద్ధం తరువాత బనూ ఖైనుఖాఅతో యుద్ధం చేయవలసి వచ్చింది. ఆ యుద్ధంలో కూడ హజ్రత్ హమ్జా రజియల్లాహ్ అన్‌హు అందరి కంటే ముందు ఉండేవారు. ...ఈ యుద్ధంలో కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పతాకంను హజ్రత్ హమ్జా రజియల్లాహ్ అన్‌హు గారే పట్టుకున్నారు. ఈ పతాకం తెలుపు రంగులో ఉన్నది.

బదర్ యుద్ధం ముగిసింది. ముసల్మానులు తక్కువ సంఖ్యలో ఉన్నా, ఆయుధాలు తక్కువగా ఉన్నాకూడ ఆయుధాలతో నిండి యున్నఖురైష్‌ల పెద్ద సైన్యంపై అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో ముసల్మానులకు విజయాన్ని అందించాడు. మక్కాకు చెందిన గొప్ప గప్ప నాయకులందరు ఆ యుద్ధంలో మట్టిలో కలిసిపోయారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నిన్న రాత్రి నేను స్వర్గంలో విహరిస్తున్నాను. హుజూర్ (స) ఆ దృశ్యాన్ని చూశారు. నేను అక్కడ చూసిన దృశ్యాల ప్రకారం జాఅఫర్ దేవదూతలతో కలిసి విహారం చేస్తున్నారు. హమ్జా రజి ఒక గద్దిపై ఆనుకొని కూర్చున్నారు.

ఎల్లుండి నూతన సంవత్సరం ప్రారంభం కాబోవుచున్నది. ఇన్షా అల్లాహ్. ఈ నూతన సంవత్సరంలో అల్లాహ్ తాలా శుభములను కురిపించాలని, అతని శుభములన్నింటిని మనకే అనుగ్రహించాలని, జమాఅత్ కూడ అన్ని విధాలుగా శుభప్రదముగా కొనసాగాలని, శత్రువుల పన్నాగాలన్నింటిని అల్లాహ్ తాలా మట్టిలో కలపాలని దుఆలు చేయండి. ప్రపంచంలో విస్తరించిన జమాఅత్‌లన్నింటికి గతంలో కంటే ఎక్కువగా తమ జీవిత పరమార్థమును నెరవేర్చు భాగ్యమును అల్లాహ్ తాలా కల్పించుగాకా! ఆమీన్.

అదే విధముగా తమ పీడిత సోదరుల కోసం కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా రాబోయే నూతన సంవత్సరంలో అన్ని రకాల శత్రుత్వాల, దుష్టత్వాల నుండి అహ్మదియ్యా జమాఅతును కాపాడుగాకా! ఆమీన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 30 డిసంబర్ 2022, (30 ఫతహ్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

హజ్రత్ అబుబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి ప్రస్తావన చివరిలో బద్రీ అనుచరుల ప్రస్తావన నేటితో ముగిసింది కాని కొంత మంది అనుచరులను గూర్చి ప్రస్తావించిన కూడ వారికి చెందిన కొన్ని విషయాలు, కొన్ని వివరణలు తరువాత సమీకరించడం జరిగింది. వాటిని నేను ఏదేని సందర్భములో గాని లేదా ఈ ప్రస్తావనలు ప్రచురించబడుచున్నపుడు గాని వాటిలో కలిపి ప్రచురించబడును అని తెలిపాను. కాని కొంత మంది మాత్రం ఈ చారిత్రాత్మక అంశాలను వినడం వలన మాకు చాలా ప్రయోజనం చేకూరింది. కావున జుమా ప్రసంగాల పరంపరలోనే ఆ అంశాలను కూడ ప్రస్తావించినచో బాగుంటుంది అని లేఖలు వ్రాసారు. కావున నేను వాటిని కూడ కొన్ని జుమా ప్రసంగాలలో ప్రస్తావించాలని నిశ్చయించుకున్నాను. తద్వారా ప్రజలకు కూడ ఈ విషయాలు తెలుస్తాయి. పైగా ఎక్కువ మంది ప్రజలు కూడ వింటారు.

మొత్తానికి ఈ క్రమంలో మొదటి ప్రస్తావన హజ్రత్ హంజా రజి గారిది. వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిన్నాన్నగారు. హుజూర్ (స) గారి చాలా ఇష్టమైన వారు. ఈ విషయం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనేక సంభాషణల ద్వారా మరియు హజ్రత్ హంజా రజి అమరులైన సందర్భము ద్వారా, ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఎలాంటి ప్రతిచర్యకు పాల్పడ్డారు అనే అంశాల ద్వారా మనకు తెలుస్తుంది. ఈ క్రమంలో బహుశా కొన్ని విషయాలు మరల ప్రస్తావించబడవచ్చును.

కథనములో ఈ విధముగా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికి హంజా అనే పేరు చాలా ఇష్టమైనది. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహ్ అన్‌హుమా ఇలా తెల్పుచున్నారు. మాలో ఒకరి ఇంట్లో ఒక కుమారుడు జన్మించాడు. అందుకు ఆ బాలుడికి ఏం పేరు పెట్టాలి? అని ఆ వ్యక్తి అడుగగా, అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతని పేరు హంజా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ పేరుకు కలిసినట్లుగా పెట్టుము. ఈ పేరు మిగిలిన పేర్ల కంటే నాకు చాలా ఎక్కువ ఇష్టం అని అన్నారు. (ముస్తద్రికుల్ అలా సహీహైన్ లిల్ హాకిం, భాగం 5, పుట 1831, కితాబు మాఅరుఫతుస్సహాబ, హదీస్ సంఖ్య 4888, ప్రచురణ మక్తబ నజారుల్ బాజార్ రియాజ్)

హజ్రత్ హంజా రజి గారి భార్యమణులు మరియు వారి సంతానంను గూర్చి తబ్ఖాతుల్ కుబ్రాలో ఈ విధముగా గలదు: హజ్రత్ హంజా రజి గారి ఒక వివాహం ఔస్ తెగకు చెందిన మిల్‌మబన్ మాలిక్ కుమార్తెతో జరిగింది. వారి ద్వారా యఅలా మరియు ఆమిర్ పేరుగల పిల్లలు జన్మించారు. యఅలా అనే కుమారుడి పేరుతోనే హజ్రత్ హంజా రజికు అబూ యాఅలా అనే ఒక బిరుదు కూడ గలదు. హజ్రత్ హంజా రజి గారి రెండవ శ్రీమతి అన్సార్ తెగకు చెందిన

హజ్రత్ ఖౌలా బిన్త్ ఖైస్ రజి. వీరి ద్వారా హజ్రత్ ఉమార రజి జన్మించారు. ఫలితముగా హజ్రత్ ఉమర్ రజి తన బిరుదును అబూ ఉమార అని పెట్టుకున్నారు. హజ్రత్ హంజా రజియల్లాహ్ తాలా అన్హు గారి మరొక వివాహం హజ్రత్ అస్మా బిన్త్ ఉమైస్ రజి గారి సోదరి హజ్రత్ సల్మా బిన్త్ ఉమైస్ రజితో జరిగింది. వీరి ద్వారా హజ్రత్ ఉమామ రజి అనే ఒక కుమార్తే జన్మించింది. ఈ ఉమామ విషయంలోనే హజ్రత్ అలీరజి, హజ్రత్ జాఅఫర్ రజి, హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజిల మధ్య తగాద ఏర్పడింది. వారిలో ప్రతి ఒక్కరు హజ్రత్ ఉమామరజిను తమ ఇంట్లోనే పెంచుకోవాలనుకున్నారు. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు హజ్రత్ జాఅఫర్ బిన్ అబూ తాలిబ్ రజియల్లాహ్ అన్హు గారి పక్షంలో తీర్మాణం చేశారు. ఎందుకనగా హజ్రత్ ఉమామ రజి గారి పిన్నమ్మ హజ్రత్ అస్మా బిన్త్ ఉమైస్ రజియల్లాహ్ అన్హా గారు. వీరు హజ్రత్ జాఅఫర్ రజి గారి శ్రీమతి. హజ్రత్ హంజా రజి గారి కుమారుడు యఅలా కు ఉమార, ఫజల్, జుబైర్, అఖీల్ మరియు ముహమ్మద్‌లు జన్మించారు. కాని అందరు మృతి చెందారు. అలా హజ్రత్ హంజా రజి గారి కుమారులు ఎక్కువకాలం జీవించలేదు, వారి వారసత్వం కూడ తరువాత కాలంలో కొనసాగలేదు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, భాగం 2, పుట 46, దారుల్ ఫికర్ బేహ్రూత్)

హజ్రత్ హమ్జా రజి గారి కుమార్తే ఉమామ రజిను గూర్చి హజ్రత్ అలీ రజి, హజ్రత్ జాఅఫర్ రజి, హజ్రత్ జైద్ బిన్ హారిసా రజియల్లాహ్ తాలా అన్హా గార్లు విభేదించుకున్న అంశంను గూర్చి ఇప్పుడే ప్రస్తావన వచ్చింది దానిని గూర్చి బుఖారిలో వివరణాత్మకత ఇలా గలదు. హజ్రత్ బరాఅ బిన్ ఆజిబ్ రజి ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు జుల్ ఖాయిదా లో ఉమ్రా చేయాలని సంకల్పించారు. కాని మక్కా ప్రజలు ఇందుకు వ్యతిరేకించారు. హుజూర్ (స) ను మక్కాలోకి ప్రవేశించకూడదని అడ్డుకున్నారు. చివరికి వచ్చే సంవత్సరం ఉమ్రాకు రావాలనే నిబంధనతోమక్కా వారితో ఒప్పందం చేసుకున్నారు. ఈ క్రమంలోనే అక్కడ మూడు రోజులు ఉన్నారు. ఒప్పందం రాసుకునే క్రమంలో ఈ విధముగా వ్రాసారు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒప్పందం చేసుకున్న ఈ నిబంధనలు ఇవి. అందుకు మక్కావారు మేము ఆ విషయాన్ని అంగీకరించము అని తిరస్కరించారు. ఒకవేళ మేము మిమ్ములను అల్లాహ్ ప్రవక్త అని విశ్వసించినచో మేము ఎన్నడు అడ్డుకునేవారము కాదు. కావున ఇక్కడ ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ అని వ్రాయండి అని అన్నారు. అందుకు హుజూర్ (స) సరే నేను అల్లాహ్ యొక్క ప్రవక్తను మరియు అబ్దుల్లాహ్ కుమారుడను అని అన్నారు. ఆపై హుజూర్ (స) హజ్రత్ అలీ రజితో రసూలుల్లాహ్ అనే పదాన్ని తూడ్చివేయుము అని అన్నారు. అందుకు హజ్రత్ అలీ రజి అస్సలు తూడ్చివేయకూడదు. అల్లాహ్ ప్రమాణం! నేను మీ బిరుదును ఎన్నటికి తుడ్చివేయను అని అన్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఆ వ్రాసిన లేఖను తీసుకున్నారు. హుజూర్ (స)కు మంచిగా వ్రాయడం రాదు. కావున హుజూర్ (స) ఇలా వ్రాసారు. ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ నిర్ధయించిన నిబంధనలు ఇవి. ఖడ్గాలను ఒరలోనే పెట్టుకొని కాకుండా మక్కాలోకి మరేలాంటి ఆయుధాలను తీసుకొనిరాము. ఎవరైనా మాతో రావడానికి సిద్ధముగా ఉన్నా కూడ మక్కా నుండి మక్కా వారిని ఎవరిని కూడ తమ వెంట తీసుకవెళ్ళము. మాలో ఎవరైన మక్కాలో ఉండాలని కోరుకున్న కూడ మేము ఎవరిని మక్కాలో వదిలి వెళ్ళము. మొత్తానికి ఒప్పందం మేరకు తదుపరి సంవత్సరం హుజూర్ (స) మక్కాలోకి ప్రవేశించారు. నిర్ణయిత సమయం పూర్తి కాగానే మక్కాకు చెందిన ఖురైష్‌లు హజ్రత్ అలీ రజి వద్దకు చేరుకొని " నిర్ణయిత సమయం పూర్తి అయినందున మీ మిత్రుడు అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒక బయలు దేరము" అని చెప్పండి అని వారి రజితో అన్నారు. అలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి బయలుదేరినారు. హజ్రత్ హంజా రజి కుమార్తే ఓ పిన్నాన్న! ఓ పిన్నాన్న ! అంటూ పిలుచుకుంటూ హుజూర్ (స) వెనకాల పరుగెత్తసాగింది. హజ్రత్ అలీ రజి వెళ్ళి ఆమే చేతిని పట్టుకొని తీసుకవచ్చారు. మరియు హజ్రత్ ఫాతిమా అలైహ అస్సలాంతో మీ పిన్నాన్న కుమార్తేను తీసుకోండి అని అన్నారు. అందుకు వారు తమ ఒంటెపై కూర్చొబెట్టుకున్నారు. ఈ క్రమంలో హజ్రత్ అలీ, జైద్ మరియు జాఅఫర్ ల మధ్య హజ్రత్ హంజా రజి కుమార్తేను గూర్చి చర్చ మొదలైంది. అలీ రజి ఇలా అన్నారు. నా పిన్నాన్న కుమార్తే కావున నేను ఆ అమ్మాయిని పెంచుకుంటాను. జాఅఫర్ రజి ఇలా అన్నారు. నాకు కూడ పిన్నాన్న కుమార్తే కదా!, పైగా నా భార్య ఆ అమ్మాయి వాళ్ళ అమ్మకు సొంత చెల్లలు అని అన్నారు. జైద్ రజి ఇలా అన్నారు. నా సోదరుడి కుమార్తే కావున నేను పెంచుకుంటాను అని అన్నారు. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ తగాద విషయంలో ఇలా తీర్పునిచ్చారు. ఆ అమ్మాయి తన పిన్నమ్మ వద్ద ఉంటుంది. మరల ఇలా అన్నారు. పిన్నమ్మ కూడ తల్లి లాంటిందే. అలీ తో అన్నారు. మీరు నాకు చెందిన వారు, నేను మీకు చెందిన వారిని. జాఅఫర్‌తో ఇలా అన్నారు. నీవు రూపంలో, గుణంలో నన్ను పోలి ఉన్నావు . జైద్ తో ఇలా అన్నారు. నీవు నా సోదరుడివి, పైగా మిత్రుడివి. అలీ రజి హుజూర్ (స)తో ఇలా అన్నారు. మీరు హంజా కుమార్తేను వివాహం చేసుకోండి. అందుకు హుజూర్ (స) హంజా నేను ఒకే తల్లి పాలు త్రాగాము. కావున మేము ఇద్దరం సోదరులము. కావున సోదరుని కుమార్తే. నేను ఆ అమ్మాయికి పినతండ్రిని.

(సేకరణ: బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఉమ్రతుల్ ఖజా, హదీస్ సంఖ్య 4251)

ఈ ఘటన ద్వారా చిన్న చిన్న సమస్యలు కూడ పరిష్కారమవుతాయి. కొన్ని సందర్భాలలో కొన్ని వ్యాఖ్యాలు ఖజాకు వస్తుంటాయి. ఖాలా(పిన్నమ్మ) వద్దనే పిల్లలు ఎందుకు ఉండాలి?. నాని (అమ్మమ్మ) వద్దనే పిల్లలు ఎందుకు ఉండాలి?. ఇలాంటివాటికి ఈ తీర్మాణం సమాధానం.

హజ్రత్ హంజా రజియల్లాహ్ తాలా అన్హు ఇస్లాంను స్వీకరించు క్రమంలో ఒక విషయం జోడించడం జరిగింది. హజ్రత్ హంజా రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు. నాకు తీవ్రమైన కోపం వచ్చినప్పుడు నేను ఇలా అన్నాను. ఆ ఘటన మొత్తం గతంలోనే వినిపించడం జరిగింది. నా సేవకురాలు అడిగిన ప్రశ్నకు వారు రజి నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును అనుసరిస్తున్నాను అని అన్నాను. కాని ఆ తరువాత నాకు తాత ముత్తాల ధర్మాన్ని వదిలి వేశాను కదా! అనే ఆలోచన కల్గింది. నేను ఈ ఘనకార్యమును గూర్చి ఆలోచిస్తూ, అనుమానిస్తూ రాత్రి మొత్తం విచారంతో గడిపాను. ఆ తరువాత నేను ఖాన కాబా వద్దకు వచ్చాను. అల్లాహ్ తాలా సన్నిధిలో ఓ అల్లాహ్! నా యదను సత్యం కోసం తెరువుము, నా అనుమానములను, సంకోచములను నివృత్తి చేయుము అని వేడుకున్నాను.

నేను ఆ దుఆ చేయడం పూర్తి కాగానే కల్పిత ఆలోచనలన్నియు నా నుండి దూరమైపోయాయి. నా మనస్సులో ఒక ఖచ్చితమైన నమ్మకం కల్గింది. ఆ తరువాత ఉదయం వేళ నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకున్నాను. నా పరిస్థితులను గూర్చి వివరించాను. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు నా కోసం దుఆలు చేశారు. ఫలితముగా నేను విశ్వాసంపై నిలకడగా ఉన్నాను. (రోజుల్ అనఫ్, భాగం 2, పుట 44-45, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

హజ్రత్ అమ్మార్ బిన్ అబూ అమ్మార్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ హంజా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో తమకు జిబ్రాయీల్ అలైహిస్సలాం తన నిజమైన రూపంలో కనిపించునట్లు దుఆ చేయమని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (స) నీవు అతనిని చూసే శక్తిని కల్గిలేవు అని అన్నారు. అందుకు వారు రజి ఎందుకు లేదు? అని అడిగారు. అందుకు హుజూర్ (స) ఒకవేళ నీవు చూడాలని అనుకున్నచో నీవు నీ చోటనే కూర్చొనుము అని అన్నారు. కథకుడు మరల ఇలా తెలిపారు. అన్యారాధులు ఖానా కాబా చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నప్పుడు తమ వస్త్రాలను ఆరవేసుకొనునట్టి కర్రపై జిబ్రాయీల్ అలైహిస్సలాం ప్రత్యక్షమైనాడు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారితో నీ కంటి చూపును ఎత్తి అటువైపు చూడుము అని అన్నారు.

వారు తమ దృష్టిని వారి వైపు మళ్ళి చూడగా వారి అనగా జిబ్రాయీల్ అలైహిస్సలాం గారి రెండు కాళ్ళు ఆకుపచ్చ రంగును పోలిన ఒక రాయిగా ఉన్నాయి. అంతలోనే హంజా రజి స్పృహ తప్పి పడిపోయారు.

జబర్‌జద్ కూడ ఒక రాయిపేరు. ఇది ఆకుపచ్చ రంగును పోలి ఉంటుంది.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 8, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)(ముంజనిద్ జబర్ పద భావం)

హిజ్రి 2వ సంవత్సరం సఫర్ మాసంలో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్లతో కూడిన ఒక బృందాన్ని తీసుకొని మదీనా నుండి అబ్వా ప్రాంతం వైపు బయలుదేరినారు. ఆ బృందంలో హజ్రత్ హమ్జా రజియల్లాహ్ అన్హు కూడ ఉన్నారు. ఈ యుద్ధంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తెలుపు రంగు పతాకమును హజ్రత్ హమ్జా రజియల్లాహ్ తాలా అన్హు గారు ఎత్తుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో తమ వెనకాల హజ్రత్ అబూ సయీద్ రజియల్లాహ్ అన్హు గారిని మరొక కథనము ప్రకారం హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజియల్లాహ్ తాలా అన్హు గారిని మదీనాలో అమీర్‌గా నియమించారు. ఆ ప్రయాణంలో యుద్ధం జరుగలేదు. బనూ జమ్రా

అనే తెగవారితో ఒప్పందం చేసుకున్నారు.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారు స్వయముగా పాల్గొన్నటు వంటి మొదటి యుద్ధం ఇది.

ఈ యుద్ధానికి వద్దాన్ అని మరొక నామము కూడ గలదు.

(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పుట 14, భాగం 3, ఫి ఘజ్వతుల్ అబ్వా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

ఈ అంశంను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్ లో ఈ విధముగా వ్రాసారు. "హిజ్రి 2వ సంవత్సరంలోని సఫర్ మాసంలో ఖడ్గముతో యుద్ధం చేయుటకు అనుమతి లభించింది. ఖురైషుల హింసత్మాక ఆలోచనలు మరియు వారి భయంకరమైన కార్యక్రమాలకు భిన్నముగా ముసల్మానులను సురక్షితముగా కాపాడుకోవడం కోసం తగిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. అందుకే హుజూర్ (స) ఈ నెలలోనే ముహాజిర్లకు చెందిన ఒక బృందాన్ని తమ వెంట తీసుకొని అల్లాహ్ పేరును ఉచ్చరిస్తూ మదీనా నుండి బయలు దేరినారు. హుజూర్ (స) బయలు దేరుటకు ముందు మదీనాకు అమీర్‌గా ఖజ్‌రజ్ తెగకు చెందిన నాయకులు సఅద్ బిన్ ఉబాద్ రజిను అమీర్‌గా నియమించారు. మదీనా నుండి నైరుతి దిశలో మక్కాకు బయలు దేరినారు. అలా ప్రయాణిస్తూ వద్దాన్ ప్రాంతానికి చేరుకున్నారు. ఆ ప్రాంతంలో బనూ జమర్త అనే తెగకు చెందిన ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారు. ఈ తెగవారిని బనూ కనాన తెగకు చెందిన ఒక తెగగా చెప్పుకోవచ్చును. ఈ విధముగా చూసినచో ఈ ప్రజలు ఖురైష్ తెగల వారి పిన్నాన్న సోదరుల తెగగా చెప్పుకోవచ్చును. అక్కడికి చేరుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు బనూ జమర్త తెగకు చెందిన నాయకునితో సంప్రదింపులు జరిపారు. ఇరుపక్షాల అంగీకారంతో పరస్పరం ఒక ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందానికి చెందిన నిబంధనలు ఇలా గలవు: బనూ జమర్త వారు ముసల్మానులతో మిత్ర సంబంధాన్ని కొనసాగిస్తుంటారు. ముసల్మానులకు వ్యతిరేకముగా ఏ శత్రువుకు కూడ సహాయం చేయరు. ముసల్మానులకు సహాయం చేయడం కోసం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలుపునివ్వగా వెంటనే చేరుకుంటారు. మరోవైపు ముసల్మానుల నుండి ఈ విధమైన నిబంధనలు చేసుకున్నారు. ముసల్మానులు కూడ బనూ జమర్త తెగవారితో మిత్ర సంబంధాన్ని కొనసాగిస్తారు. అవసరం వచ్చినప్పుడు వారికి సహాయంను అందిస్తారు. ఈ ఒప్పందాన్ని వ్రాసుకున్నారు. ఇరుపక్షాల వారు ఆ ఒప్పందంపై సంతకాలు చేసుకున్నారు. 15 రోజుల తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి మదీనాకు చేరుకున్నారు. ఈ వద్దాన్ యుద్ధ సన్నహానికి అబ్వా యుద్ధ సన్నాహం అని మరొక పేరు గలదు. ఎందుకనగా వద్దాన్ సమీపంలోనే అబ్వాకు చెందిన ఒక నగరం గలదు. ఈ ప్రాంతంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తల్లి గారు మృతి చెందారు. " ఇది ఆ ప్రాంతమే. " చరిత్రకారులు ఈ విధముగా వ్రాసారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ యుద్ధంలో బనూ జమర్త తెగవారితో పాటు మక్కాకు చెందిన ఖురైష్‌ల ఆలోచనల పట్ల చింతన ఉండేది. దీని అర్థమేమనగా, వాస్తవానికి హుజూర్ (స) గారి ఈ బృందం ఖురైష్‌ల భయంకరమైన కార్యకలాపాలను అడ్డుకోవడానికి వెళ్ళింది. ఈ క్రమంలో వారి సృష్టిస్తున్న విషపూరితమైన మరియు భయంకరమైన ప్రభావాలను దూరం చేయడమే ముఖ్యోద్దేశము. ఖురైష్‌ల బృందాలు అరబ్ దేశంలో ముసల్మానులకు వ్యతిరేకముగా ఈ వాతవారణాన్ని సృష్టిస్తున్నాయి. ఈ కారణం చేతనే ముసల్మానుల పరిస్థితులు రోజు రోజుకు చాలా భయంకరముగా మారుతున్నాయి."

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ రజి. ఎం.ఏ పుట 327-328)

మొత్తానికి హజ్రత్ హమ్జా రజి ఈ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పతాకమును పట్టుకున్నారు.

హిజ్రి 2వ సంవత్సరం జమాదిల్ ఊలా లో మరల మక్కాకు చెందిన ఖురైష్‌ల నుండి ఏదో సమాచారంను పొంది, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్లతో కూడిన ఒక బృందాన్ని తీసుకొని బయలుదేరినారు. ఈ బృందంలో 150 నుండి 200 వరకు ఉన్నట్లు చెబుతారు. ఈ బృందం మదీనా నుండి ఉషైర వైపుకు బయలుదేరినారు. ఈ క్రమంలో హుజూర్ (స) తమ వెనకాల తమ (ఒకే తల్లి పాలు త్రాగడం వలన) సోదరుడైన అబూ సల్మా బిన్ అబ్దుల్ అసద్‌ను అమీర్‌గా నియమించారు.

ఈ యుద్ధంలో కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పతాకమును హజ్రత్ హమ్జా రజియల్లాహ్ తాలా అన్‌హు గారే పట్టుకున్నారు.

ఈ యుద్ధంలో హుజూర్ (స)ఎన్నో సార్లు చక్కర్లు కొడుతూ కొడుతూ చివరికి సముద్రపు అంచున ఉన్నటు వంటి ఉషైరహ్ ప్రాంతానికి చేరుకున్నారు. అప్పుడు కూడ ఖురైష్‌లతో ఎలాంటి యుద్ధం జరుగలేదు. కాని ఆ సమయంలో పైన పేర్కొనబడినట్లుగా బనూ జమర్తతో చేసుకున్న నిబంధనల ప్రకారం హుజూర్ (స) బనూ ముద్లజ్‌తో కూడ ఒక ఒప్పందం చేసుకున్నారు. ఆ తరువాత తిరిగి వచ్చారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 329) (సబీలుల్ హుదా వర్రిషాద్ భాగం 4, పుట 17, బాగం 6 ఫిబయాన్ ఘజ్వతుల్ అషీరతు, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

బదర్ యుద్ధంలో ముందుగా వ్యక్తిగతంగా పోటి చేసుకున్న ప్రస్తావన గలదు. ఈ విషయాన్ని కూడ గతంలో అనేక హదీస్‌లను ఆధారం చేసుకొని ప్రస్తావించడం జరిగింది. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఈ విషయాన్ని వివరముగా ఈ విధముగా తెలిపారు. "ఇప్పుడు ఇరుపక్షాల సైనికులు ఒకరి ముందు మరొకరు నిలబడి యున్నారు. కాని అప్పుడే దేవుని సృష్టి వలన ఒక విచిత్ర సంఘటన చోటు చేసుకున్నది. ఆ సమయంలో సైనికులు నిలబడి ఉన్న క్రమబద్దీకరణను చూసినచో ఇస్లామీయ సైన్యం ఖురైష్‌ల అసలైన సంఖ్యకు రెట్టింపుగా కనిపించసాగింది. అందువలన అవిశ్వాసులకు భయం కల్గసాగింది. మరోవైపు ఖురైష్‌ల సైన్యం ముసల్మానుల అసలైన సంఖ్యకంటే తక్కువగా కనిపించసాగింది. అందువలన ముసల్మానుల హృదయాలు ధైర్యంతో నిండియున్నాయి. ఖురైష్‌లు తమ గుండె ధైర్యాన్ని నింపుకోవడానికి ఏదో విధముగా ముసల్మాను సైనికుల అసలు సంఖ్యను తెలుసుకోవడానికి ప్రయత్నించసాగారు. ఇందుకోసం ఖురైష్‌ల నాయకులు ఉమైర్ బిన్ వహబ్‌ను ముసల్మాను సైనికుల నలువైపు గుర్రాన్ని పరుగెత్తించినట్లు చేస్తూ ముసల్మానుల అసలైన సంఖ్యను తెలుసుకోవాలని, అదే విధముగా ముసల్మానుల వెనకాల మరేదైన సైన్యం దాక్కుని ఉన్నదా? అని తెలుసుకోవడానికి పంపించారు. కావున ఉమైర్ గుర్రంపై స్వారి చేస్తూ ముసల్మానుల నలువైపు ఒక చక్కరు మాత్రమే కొట్టాడు. అప్పటికే అతడు ముసల్మానుల రూపు రేఖలు, ఏర్పాట్లు, వారి పట్టుదల, ప్రతాపం, మరణం పట్ల నిర్భయంలను చూసి చాలా ప్రభావితుడై తిరిగి వచ్చాడు. ఆపై ఖురైష్‌లను ఉద్దేశించి ఇలా అన్నాడు. " నాకు ఎలాంటి దాగివున్న సైన్యం కనిపించలేదు. కాని ఓ ఖురైష్ సమాజమా! నేను ముసల్మానుల సైన్యమును చూడగా, వారి ఒంటెలపై మనుషులు కాకుండా మృత్యువు కూర్చున్నట్లుగా కనిపించసాగింది. యస్రబ్‌కు చెందిన ఒంటెలపై ఒకవిధముగా నాశనం స్వారి చేస్తున్నట్లుగా కనిపించసాగింది. "

ఖురైష్‌లు ఆ విషయాన్ని వినగానే వారిలో ఇంకా ఆందోళన పెరుగసాగింది. వారి హామిదారుడిగా వచ్చిన సురాఖ ఎంతగా భయపడ్డాడు అనగా వెను దిరిగి వెంటనే పారిపోయాడు. ప్రజలు అతనిని అడ్డుకోవడానికి ప్రయత్నించగా అతడు వారితో ఇలా అన్నాడు. " నాకు కనిపిస్తున్న దృశ్యాన్ని మీకు కనిపించడం లేదు." హకీం బిన్ హిజామ్ హుమైర్ అభిప్రాయాన్ని వినగానే భయంతో ఉత్బా బిన్ రబీఅ వద్దకు పరుగెత్తాడు. ఆపై ఇలా అన్నాడు. "ఓ ఉత్బా! నీవు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి చివరికి అమ్రూ మరియు హజ్రమీల ప్రతీకారాన్నే తీర్చుకోవాలను కుంటున్నావా?. వారు మీ మిత్రపక్షకులు. నీవు వారి తరుపున పరిహారంను చెల్లించి ఖురైష్‌లను వెనుకకు తిరిగి తీసుకున్నచో బాగుంటుంది కదా?. అందువలన చిరస్థాయిగా నీ పేరు పుణ్యాత్ముడిగా గుర్తుంచుకోబడుతుంది. ఉత్బా ముందు నుండే భయపడుచున్నాడు కావున ఏమని సమాధానం ఇవ్వగలడు. వెంటనే ఇలా అన్నాడు. " అవును అవును అందుకు నేను సిద్ధముగా ఉన్నాను. ఆ తరువాత హకీం! చూడుము! ఈ ముసల్మానులు మనం చివరికి బందువులమే కదా!. అన్నదములు, తండ్రి కొడుకులు ఒకరు మరొకరిపై ఖడ్గాలను ఎత్తినచో ఏమైన బాగుంటుందా?. కావున నీవు వెంటనే అబుల్ హకం (అనగా అబూ జహల్) వద్దకు వెళ్ళుము. అతని ముందు ఈ నిర్ణయాన్ని తెల్పుము. ఆ తరువాత ఉత్బా కూడ స్వయముగా తన ఒంటపై ప్రయాణిస్తూ తన వంతుగా ప్రజలకు నచ్చజెప్పుటకు ప్రయత్నిస్తున్నాడు. " బందువులతో పోరాటం సరికాదు. మనం తిరిగిపోయినచో బాగుటుంది. ముహమ్మద్ (స)ను వారి స్థితిలోనే వదిలి వేసినచో బాగుటుంది. వారు అరబ్‌కు చెందిన ఇతర తెగలవారితో పోరాడుతూ ఉంటారు. తరువాత వెలువడే ఫలితాన్ని బట్టి మనం తరువాత ఆలోచించుదాం. అంతేగాక ఈ ముసల్మానులతో పోరాడడం కూడ సులువైన పని కాదు. ఎందుకనగా మీరు నన్ను పిరికివాడు అనుకున్నంత మాత్రమున నేను పిరికివాడిని కాను. ........... నాకు ఈ ప్రజలు మృత్యువును కొనుగోలు చేస్తున్నట్లుగా అనిపిస్తుంది అని అన్నాడు. ఆం హజ్రత్

సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్బాను దూరంగా చూస్తూ ఇలా అన్నారు. "అవిశ్వాసుల సైన్యంలో ఒకవేళ ఎవరైన తెలివిగల వారు ఉన్నచో ఆ ఎరుపు రంగు ఒంటెపై ప్రయాణించే ఆ వ్యక్తి ఒక్కరే ఉన్నట్లుగా అనిపిస్తుంది. ఒకవేళ వారు ఆ వ్యక్తి చెప్పినట్లు విన్నచో అది వారికి చాలా మంచిది. " కాని హకీం బిన్ హజం అబూజహల్ వద్దకు చేరుకొని అతనికి వారి అభిప్రాయాన్ని వినిపించగా ఆ ఫిర్ఔన్ సమాజీకులు అలాంటి మంచి మాటలు ఎప్పుడు వింటారు? అని. ఆ అభిప్రాయాన్ని వినడంతోనే ఇలా అన్నాడు. అవునా! ఉత్బాకు ఇప్పుడు బంధువులు గుర్తుకువచ్చారా?.మరల ఇలా అన్నాడు. అమ్రూ హజ్రమి సోదరుడు ఆమిర్ హజ్రమీని పిలిపించి ఇలా అన్నాడు. నీ మిత్ర పక్షకుడైన ఉత్బా ఏమి అంటున్నాడో నీవు విన్నావా?.తన సోదరుడి ప్రతీకారం తీర్చుకునే సమయం ఎదురుగా ఉన్నప్పుడు, చేతికి వచ్చినప్పుడు గుర్తుకు వచ్చింది. ఆమీర్ కన్నుల నుండి రక్తం కారసాగింది. అతడు అరబ్‌కు చెందిన పురాతన సాంప్రదాయం ప్రకారం తన దుస్తువులను చింపుకొని, శరీరంపై బట్టలు లేకుండా చేసుకొని అరవడం మొదలు పెట్టాడు. ........ ఎంతటి విచారకరం! నా సోదరుడు ప్రతీకారం తీర్చుకోకుండానే ఉండిపోతున్నాడు. ఎంతటి విచారకరం! నా సోదరుడు ప్రతీకారం తీర్చుకోకుండానే ఉండిపోతున్నాడు. ఆ ఎడారి అల్లరి ఖురైష్‌ల సైనికుల యదలలో శత్రుత్వపు అగ్ని శఖలాలకు ఉసిగొలిపాయి. యుద్ధపు సంగ్రామం పూర్తి బలంతో ఎగిసిపడసాగింది. "

" అబూజహల్ చేసిన హేళన వలన ఉత్బా శరీరపు అణువణులో నిప్పును రాజేసింది. ఎంతో ఆవేశంతో తన సోదరుడైన షొయిబా మరియు తన కుమారుడు వలీద్‌లను వెంట పెట్టుకొని అవిశ్వాసపు సైన్యాన్ని తీసుకొని ముందుకు నడిచాడు. అరబ్‌కు చెందిన పురాతన సాంప్రదాయం ప్రకారం యుద్ధానికి ముందు వ్యక్తిగతమైన పోరాటం కోసం పిలుపునిచ్చుకున్నారు. అందుకు వారితో పోటి పడుటకు కొంత మంది అన్సారులు ముందుకు వచ్చారు. కాని ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అడ్డుకున్నారు. ఆపై ఇలా అన్నారు. హమ్జా నీవు ముందుకు రమ్ము, అలీ ముందుకు రమ్ము, ఉబైదహ్ నీవు ముందుకు రమ్ము. ఈ ముగ్గురు అనుచరులు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అత్యంత సమీప బంధువులు. కావున ఇలాంటి ఆపద సమయంలో కూడ అందరికంటే ముందు తమ సమీప బంధువులే ముందుకు రావాలని కోరుకున్నారు. మరోవైపు ఉత్బా వంటి వారు అన్సారులను చూసి ఇలా అన్నారు. వారు ఎవరో మాకు తెలియదు. మాకు సమానమైన వారే మా ముందుకు రండి. అందుకు హమ్జా, అలీ మరియు ఉబైదహ్ రజిలు ముందుకు వచ్చారు. అరబ్ సాంప్రదాయం ప్రకారం ముందుకు పరిచయం చేసుకున్నారు. ఆ తరువాత ఉబైదహ్ బిన్ ముత్తలిబ్ వలీద్‌కు పోటిగా, హమ్జా ఉత్బాకు పోటిగా, అలీ షోయిబాకు పోటిగా తలపడ్డారు. హమ్జా మరియు అలీలు ఒకటి రెండు దాడులకే తమ శత్రువులను మట్టి కరిపించారు. కాని ఉబైదహ్ మరియు వలీద్ మధ్య మాత్రం దాడులు బలంగా కోనసాగాయి. చివరికి ఆ దాడులలో ఇరువురు ఒకరి చేతులో మరొకరు తీవ్రముగా గాయపడ్డారు. ఆ దృశ్యాన్ని చూసి అలీ మరియు హమ్జాలు త్వరత్వరగా ముందుకు వచ్చి వలీద్‌ను హతమార్చినారు. ఆ తరువాత ఉబైదహ్‌ను ఎత్తుకొని తమ గుడారంలోకి తీసుకవచ్చారు. కాని ఉబైదహ్ ఆ గాయాల నుండి కోలుకోలేక పోయారు. బదర్ నుండి తిరిగి వస్తున్న సమయంలోనే మార్గ మధ్యలో మృతి చెందారు. " (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ ఎం.ఏ రజి పుట 358-360)

హజ్రత్ హమ్జా రజి బదర్ యుద్ధంలో ఖురైష్‌ల నాయకుడైన తుఅయిమా బిన్ అద్దిని హతమార్చినారు.

(సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఖిస్సతు ఘజ్వతు బదర్)

ఘజ్వా బదర్ ఘటనల సమయానికి చెందిన మరొక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ హమ్జా రజి మత్తులో ఉండడం వలన హజ్రత్ అలీ రజి గారి ఒంటెలను హతమార్చినారు. ఇది మధ్యపాన నిషేధపు ఆదేశాలు జారి కాకముందు జరిగిన ఘటన. దీని వివరణ బుఖారి లో ఈ విధముగా గలదు. అనేక మంది కథకులు ఉన్నారు. హజ్రత్ అలీ బిన్ హుస్సైన్ రజి తన తండ్రి హుస్సైన్ బిన్ అలీ రజియల్లాహ్ అన్‌హుమాను ఆధారం చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు. హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు బదర్ యుద్ధంలో పోరాడినందున నాకు యుద్ధ సంపదగా ఒక ఒంటె లభించింది. మరొక ఒంటెను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుగ్రహించారు. ఒక రోజు నేను ఒక అన్సారీ అనుచరుని ఇంటి ముందు ఆ రెండు ఒంటెలను వాటి వీపుపై అజ్ఖారు గడ్డిని (ఇది ఒక గడ్డి, దీనిని బంగారం తయారు చేయువారు కూడ ఉపయోగిస్తారు, చాలా సువాసన కల్గిన గడ్డి ఇది) తీసుకెళ్ళి అమ్ముకొని రావాడం కోసం వాటిని కట్టివేశాను. బనీ ఖైన్‌ఖాకు చెందిన ఒక కౌంసాలి కూడ నాతో పాటు ఉన్నాడు. ఆ వ్యాపారం వలన వచ్చే లాభంతో నేను ఫాతిమా రజియల్లాహ్ అన్‌హాను పెళ్ళి చేసుకున్న తరువాత వలీమా కొరకు ఖర్చు చేసుకోవచ్చునని భావించాను. హమ్జా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రజియల్లాహ్ అన్‌హు గారు ఆ అన్సారీ ఇంటి ముందే మధ్యంను త్రాగుచున్నాడు. వారితో పాటు ఒక గాయిని కూడ ఉన్నది. ఆమే ఎప్పుడైతే ఓ హమ్జా! నిలబడుము, యుక్త వయస్సుకు వచ్చిన ఒంటెల వద్దకు వెళ్ళుము అని పాడగానే, హమ్జా రజియల్లాహ్ అన్‌హు ఎంతో ఉద్రేకంతో నిలబడి ఆ ఒంటెలను ఖడ్గంతో హతమార్చినారు. వాటి పొట్టలను కోసి వాటి కాలేయాలను బయటికి తీశారు. ఇబ్నే జురైజ్ ఇలా తెలిపాడు. నేను ఇబ్నే షహాబ్‌ను అడిగాను. ఆ ఒంటెలను మాంసాన్ని కూడ తీశాడా?. అందుకు వారు ఆ రెండు ఒంటెలను కోసి వాటి మాంసాన్ని కూడ తీసుకవెళ్ళారు అని సమాధానం ఇచ్చారు. ఇబ్నే షహాఅబ్ ఇలా తెలిపారు. హజ్రత్ అలీ రజియల్లాహ్ అన్‌హు ఇలా అన్నారు. ఆ దృశ్యాన్ని చూసి నాకు చాలా బాధ వేసింది. అందుకు నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాను. ఆ సమయంలో హుజూర్ (స) వద్ద జైద్ బిన్ హారిస రజియల్లాహ్ అన్‌హు కూడ ఉన్నారు. నేను హుజూర్ (స)కు ఆ ఘటనను గూర్చి తెలిపాను. అప్పుడు హుజూర్ (స) వచ్చారు. జైద్ రజియల్లాహ్ అన్‌హు గారు కూడ హుజూర్ (స)తో వచ్చారు. నేను కూడ హుజూర్ (స)తో ఉన్నాను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హమ్జా రజియల్లాహ్ అన్‌హు వద్దకు చేరుకున్నారు. ఆపై హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కోపాన్ని వ్యక్తపరిచారు. అప్పుడు హజ్రత్ హమ్జా రజి తల పైకి ఎత్తి చూడగా వారు మత్తులో ఉన్నారు. పైగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను కూడ మీరందరు నా తాతా ముత్తాతల కుమారులు అని అన్నారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్ళిన దారిలోనే మరల తిరిగి వచ్చారు. ఇది మధ్యపాన నిషేదం కంటే ముందు జరిగిన ఘటన.

(సహి బుఖారి, కితాబుల్ ముసాఖతు, బాబ్ బైఉల్ హతబ్ వల్ కలా, హదీస్ సంఖ్య 2375)

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఇలాంటి పరిస్థితులలో అతనితో మాట్లాడకపోవడమే ఉత్తమం. కాని తరువాత స్థితిని చూసినట్లైయితే మధ్యపాన నిషేధించబడిన తరువాత ఈ ప్రజలే దాని దగ్గరకు కూడ వెళ్ళలేదు. అల్లాహ్ ఆదేశాలను పాటించుటలో అనుచరుల ప్రామాణికం ఇది. వెంటనే వారందరు కుండలను పగల గొట్టారు.

(సహి ముస్లిం, కితాబుల్ అష్రబతు, బాబ్ తహ్‌రీముల్ ఖమర్,...... హదీస్ సంఖ్య 5138)

అంతేగాని నేడు సమాధానం ఇస్తున్నట్లుగా మేము మధ్యపానపు అలవాట్లను నెమ్మది నెమ్మదిగా వదిలివేస్తాము అని అనలేదు. మొదటి తప్పు ఏమిటనగా మత్తుకు అలవాటు పడిపోతుంటారు. అది తప్పుడు పని. ఇస్లాం దానిని ఖండిస్తుంది. ఆపై నెమ్మది నెమ్మదిగా వదలి వేస్తాము, మాకు సమయం ఇవ్వండి అని సమాధానం ఇస్తారు. మొత్తానికి ఇది కూడ ఒక ఘటనయే, ఆ కాలంలో ఇలా జరిగింది. ఆ తరువాత వారి త్యాగపు ప్రామాణికం పెరుగుతూ పోయింది. ఆ తరువాత నిశ్చయముగా హజ్రత్ హమ్జా రజికు తాను చేసిన పనికి సిగ్గుగా అనిపించింది.

బదర్ యుద్ధం తరువాత బనూ ఖైనుఖాఅతో యుద్ధం చేయవలసి వచ్చింది. ఆ యుద్ధంలో కూడ హజ్రత్ హమ్జా రజియల్లాహ్ అన్‌హు అందరి కంటే ముందు ఉండేవారు.

ఈ యుద్ధంలో కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పతాకంను హజ్రత్ హమ్జా రజియల్లాహ్ అన్‌హు గారే పట్టుకున్నారు. ఈ పతాకం తెలుపు రంగులో ఉన్నది.

(సబీలుల్ హుదా వర్రిషాద్, భాగం 4, పుట 180, బాబుస్సాని అష్రా ఫి ఘజ్వతు బనీ ఖైన్‌ఖాఅ, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

ఈ యుద్ధంను గూర్చిన వివరణను హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు ఈ విధముగా వ్రాసారు. "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి ప్రస్థానం చేసి మదీనాకు చేరుకున్న తరుణంలో మదీనాలో యూదులకు చెందిన మూడు తెగలు ఉండేవి. వాటి పేరు బనూ ఖైఅయిన్‌ఖాఅ, బనూ నజీర్, బనూ ఖురైజా. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకోవడం తోనే ఆయా తెగలవారితో శాంతి, సామరస్యలతో కూడిన ఒప్పందాలను చేసుకున్నారు. పరస్పరం శాంతియుతముగా కలిసి మెలిసి జీవనం కొనసాగించాలని పునాది బాటలు వేశారు. ఒప్పందం ప్రకారం ఇరు పక్షాల వారి బాధ్యతలు ఏమనగా, మదీనాలో శాంతి భద్రతలను నెలకొలపాలి. ఒకవేళ ఎవరైన బయటి శత్రువు మదీనాపై దాడి చేసినచో అందరు కలిసికట్టుగా వారిని ఎదురించాలి. ప్రారంభ కాలంలో యూదులు ఈ ఒప్పందానికి కట్టుబడి ఉన్నారు. మొత్తానికి బాహ్యముగా వారు ముసల్మానులతో ఎలాంటి తగాదచేయలేదు. కాని ముసల్మానులు మదీనాలో ఎక్కువ ఆధిపత్యాన్ని చేజిక్కించుకోవడాన్ని చూసిన తరువాత యూదుల వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. వారు ముసల్మానులకు పెరుగుతున్న శక్తిని అడ్డుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం వారు అన్ని రకాల సమ్మతమైన, అసమ్మతమైన వ్యూహాలను రచించ సాగారు.

చివరికి వారు ఎంతటి కుట్రకు తెర లేపుటకు సిద్ధపడ్డారు అనగా ముసల్మానులలోనే పరస్పరం ఏదో ఒక విభేదాన్ని సృష్టించి అంతర్యుద్ధానికి దారి తీయడం కోసంకూడ వెనుకాడలేదు. ఈ క్రమంలోనే ఒక కథనము గలదు. ఒకానొక సందర్భములో ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందిన వారు అనేకులు ఒకచోట కలిసి మెలసి కూర్చొని ప్రేమానురాగాలు, ఐక్యమత్యపు విషయాలను గూర్చి మాట్లాడు కుంటున్నారు. కొందరు దుష్ట యూదులు వారి సమావేశంనకు చేరుకొని వారిలో కలిసి పోయి, బుఆస్ యుద్ధంను గూర్చి సంభాషించడం ప్రారంభించసాగారు. ఇది చాలా భయంకరమైన యుద్ధం. ఈ యుద్ధం ప్రస్తానం జరుగదానికి కొన్ని సంవత్సరాల ముందే ఆ రెండు తెగల వారి మధ్య చోటు చేసుకున్నది. ఆ యుద్ధంలో ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందిన చాలా మంది ఒకరి చేతిలో మరొకరు హతమయ్యారు. ఈ యుద్ధ ప్రస్తావన రావడంతోనే కొందరు ఉద్రేకపరుల మేథస్సులో పురాతన గుర్తులు రావడం మొదలైనాయి. పూర్వపు శత్రుత్వపు దృశ్యాలు కన్నుల ముందు కదలాడసాగాయి. ఫలితముగా పరస్పరం బలహీనతలను గూర్చి మాట్లాడు కోవడం, హేళన చేసుకోవడం వంటి చోటు చేసుకున్నాయి. పరిస్థితి ఎంతగా దిగజారి పోయిందనగా, ముసల్మానులు ఆ సమావేశంలోనే పరస్పరం ఖడ్గాలు చేత పట్టుకున్నారు. అదృష్టం కొద్ది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సరైన సమయంలో ఆ విషయాన్ని గూర్చిన వార్త అందినది. హుజూర్ (స) ముహాజిరు అనుచరులలో కొందరిని వెంట తీసుకొని సమయానికి అక్కడికి చేరుకున్నారు. ఇరు పక్షాల వారికి నచ్చజెప్పి పరిస్థితిని శాంతింప జేశారు. ఆపై మీరు నా సమాజీకులకు చెందిన వారై కూడ మూర్ఖత్వపుప కాలంలో వ్యవహరించినట్లు వ్యవహరిస్తున్నారు అని మందలించారు. ఇస్లాం ద్వారా మిమ్ములను సోదరులుగా చేసిన ఆ అల్లాహ్ అనుగ్రహాన్ని మీరు గుర్తించడం లేదు. హుజూర్ (స) గారి ప్రసంగం ముసల్మానులపై ఎంతటి ప్రభావాన్ని చూపిందనగా వారి కన్నుల నుండి కన్నీరు కారిపోయాయి. తమ తప్పిదాలను తెలుసుకోని ప్రాయశ్చిత్తంతో ఒకరు మరొకరిని ఆలింగనం చేసుకున్నారు.

బదర్ యుద్ధం ముగిసింది. ముసల్మానులు తక్కువ సంఖ్యలో ఉన్నా, ఆయుధాలు తక్కువగా ఉన్నాకూడ ఆయుధాలతో నిండి యున్నఖురైష్‌ల పెద్ద సైన్యంపై అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో ముసల్మానులకు విజయాన్ని అందించాడు. మక్కాకు చెందిన గొప్ప గప్ప నాయకులందరు ఆ యుద్ధంలో మట్టిలో కలిసిపోయారు. ఈ విజయాన్ని చూసిన తరువాత మదీనాలో ఉన్నటు వంటి యూదుల గుండెలలో మంటలు చెలరేగాయి. అందువలన వారు ముసల్మానులతో బహిరంగముగానే వ్యంగంగా వ్యవహరించేవారు. సమావేశాలలోనే ఖురైషుల సైన్యాన్ని ఓడించడంలో గొప్ప ఏమున్నది?. మాతో యుద్ధం ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) యుద్ధం చేసినచో యుద్ధం అంటే ఎలా ఉంటుందో మేము చూపిస్తాముఅని పలకడం మొదలు పెట్టారు.

చివరికి ఒక సమావేశంలో వారు స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముఖముపైనే ఇలాంటి పదాలు పలికారు. ఈ క్రమంలోనే ఒక కథనము ఇలా గలదు. బదర్ యుద్ధం తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్నారు. ఆ తరువాత హుజూర్ (స) ఒకరోజు యూదులందరిని ఏకం చేసి వారికి కొన్ని హితోపదేశాలు చేశారు. ఆపై వారికి తమ అవతరణ ఉద్దేశంను తెల్పుచూ వారిని ఇస్లాంను స్వీకరించమని ఆహ్వానించారు. హుజూర్ (స) గారి ఇంతటి శాంతిప్రదమైన మరియు సానుభూతి పరమైన ఉపన్యాసంకు యూదుల నాయకుల ఈ విధముగా సమాధానంను ఇచ్చారు. " ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మీరు కొంత మంది ఖురైష్‌లను హతమార్చి బహుశా గెలిచామని ఉత్సాహపడుతున్నంటున్నారు. వారికి యుద్ధ విధానాలను గూర్చి అవగాహనయే లేదు. ఒకవేళ మాతో యుద్ధం జరిగినచో యుద్ధవీరులు ఎలా ఉంటారో మీకు తెలుస్తుంది. యూదులు కేవలం భయపెట్టడమే గాకుండా వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయుటకు కూడ ప్రణాళికలు రచించినట్లుగా తెలుస్తుంది. ఎందుకనగా మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆ రోజులలో తల్హా బిన్ బరాఅ అనే ఒక స్వచ్ఛమైన అనుచరుడు మృతి చెందుతు ఒకవేళ నేను రాత్రివేళ మృతి చెందినచో మీరు నా జనాజ కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం ఇవ్వకండి. ఎందుకనగా నా వలన హుజూర్ (స)కు యూదులతో ఎలాంటి ఆపద కలుగకూడదు అని వారు వసియ్యత్ చేశారు. మొత్తానికి బదర్ తరువాత యూదులు బహిరంగముగానే దుష్కార్యములకు పాల్పడడం ప్రారంభించారు. మదీనాకు చెందిన యూదులలో బనూ ఖైఅయిన్‌ఖా తెగవారు చాలా శక్తివంతులు, పైగా వీరులు. అందువలన వారే ముందుగా ఒప్పంద భంగానికి పాల్పడ్డారు. ఈ క్రమంలోనే చరిత్రకారులు ఈ విధముగా వ్రాసారు.......... మదీనాకు చెందిన యూదులలో అందరి కంటే ముందుగా బనూ ఖైఅయిన్‌ఖా వారే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి మధ్యలో జరిగిన ఒప్పందానికి వ్యతిరేకముగా వ్యవహరించారు. బదర్ తరువాత వారు హద్దులు మీరిన దుష్టత్వానికి పాల్పడ్డారు. సమయ సమయానికి కోపతాపాలు, కుట్రలు కుతంత్రాలకు పాల్పడేవారు. వాగ్దానాలను , ఇచ్చిన మాటలను నెరవేర్చేవారు కాదు.

ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుచున్నా కూడ ముసల్మానులు తమ ప్రియతమ నాయకుని ఆదేశాల మేరకు అన్ని రకాలుగా సహనం, ఓర్పుతో వ్యవహరించ సాగారు. తమ వైపు నుండి ఎలాంటి అవకాశాన్ని చేతికి అందించలేదు. హదీస్‌లలో ఈ విధముగా కూడ వస్తుంది. యూదులతో ఒప్పందం చేసుకున్న తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేకించి యూదులకు మేలు చేసేవారు, వారి మంచి చెడులకు అధిక ప్రాధాన్యతను ఇచ్చేవారు.

ఈ క్రమంలోనే ఒకసారి ఒక ముసల్మానుడు మరియు ఒక యూదుని మధ్యలో ఒక విభేదం తలెత్తినది. యూదుడు హజ్రత్ మూసా (అ)కు ప్రవక్తలందరిపై ప్రాధాన్యతను కల్పించసాగాడు. అందువలన ఆ అనుచరుడికి కోపం వచ్చింది. ఆ క్రమంలో ఆ అనుచరుడు ఆ యూదునితో కొంచం కఠినముగా వ్యవహరించారు. ఆపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రవక్తలందరిపై ప్రాధాన్యతను కల్పించాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ ఘటనను గూర్చి తెలియగానే హుజూర్ (స) అసంతృప్తి చెందారు. ఆ అనుచరుడిని మందలించారు. ఆపై ఇలా అన్నారు. " దేవుని ప్రవక్తలలో ఒకరిపై మరొకరికి ప్రాధాన్యతను కల్పిస్తూ తిరుగడం మీ పని కాదు." ఆ తరువాత మరల హుజూర్ (స) హజ్రత్ మూసా (అ) గారి ఒక ప్రత్యేకతను వివరించి ఆ యూదుడికి సంతోషాన్ని కల్గించారు. ఇలా వారి మనస్సులను సంతోషపెట్టు ఎన్నో పనులు చేసినా కూడ యూదులు మాత్రం తమ దుష్టత్వంలో రోజు రోజుకు పెరిగిపోయారు. చివరికి యూదుల వైపు నుండి యుద్ధంను తలపించు వాతవరణం ఏర్పడింది. వారి మనస్సులో ఉన్నటు వంటి


| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

శత్రుత్వంను వారి యదలో దాచుకోలేకపోయారు. ఇది ఎలా జరిగిందనగా, ఒక ముస్లిం మహిళ బాజారులో ఉన్నటు వంటి ఒక యూదుడి దుకాణంలో సామాగ్రి కొనుగోలు చేయుటకు వెళ్ళింది. ఆ సమయంలో ఆ దుకాణంలో ఉన్నటు వంటి కొంత మంది దుష్ట యూదులు దుర్భాషలాడుతూ ఆ మహిళను వేదించారు. స్వయముగా ఆ దుకాణ దారుడు ఆ మహిళకు తెలియకుండా ఆమే వస్త్రానికి చెందిన ఒక కొనను తన కడుపుకు ఉన్నటు వంటి వస్త్రములో ముడివేశాడు. అందువలన ఆ దుష్టుల వేదింపులను తాళలేక ఆ మహిళ అక్కడి నుండి బయటికి రావడానికి ప్రయత్నింగా ఆ క్రమంలో ఆమే వివస్త్రతగా మారిపోయింది. ఆ దృశ్యాన్ని చూసి ఆ దుకాణదారుడు మరియు అక్కడ ఉన్నటు వంటి దుష్టులు నవ్వుకోసాగారు, హేళన చేయసాగారు.

ఆ ముసల్మాను మహిళ తనకు జరిగిన అవమానానికి ఒక్కసారిగా అరిచింది. సహాయం కోరింది. ఆ సమయంలో దైవికంగా ఒక ముసల్మానుడు అక్కడే ఉన్నాడు. వెంటనే అక్కడికి చేరుకొని వారితో పోరాడుచుండగా ఆ దుకాణదారుడైన యూదుడు మరణించాడు.

అందువలన నలువైపుల నుండి ఆ ముసల్మానుడిపై ఖడ్గాలతో దాడులు చేశారు. ఆ పౌరుషం గల ముసల్మానుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ముసల్మానులకు ఆ విషయం తెలియగానే వారి సమాజం పట్ల వారికి ఉన్నటు వంటి గౌరవం వలన వారి కన్నులలో నుండి రక్తం కారసాగింది. మరోవైపు యూదులు ఆ ఘటనను సాకుగా చూపి యూదులందరు ఏకమయ్యారు. ఒక యుద్ధ వాతవరణం నెలకొన్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం అందడంతో హుజూర్ (స) బనూ ఖైఅయిన్‌ఖాకు చెందిన నాయకులను సమావేశ పరిచారు. ఆపై ఈ పద్దతి మంచిది కాదని హెచ్చరించారు. మీరు ఇలాంటి దుష్టత్వములను వీడండి. అల్లాహ్‌కు భయపడండి అని మందలించారు. అందుకు వారు తాము చేసిన తప్పుకు క్షమాపణలు చెప్పుకోవడానికి బదులుగా, ప్రాయశ్చిత్తం చేసుకోవడానికి బదులుగా ఎదురునిలబడి సమాధానం ఇచ్చారు. అంతేగాకా బదర్ యుద్ధంలో లభించిన విజయాన్ని చూసి మురిసిపోకండి అని మరల భయపెట్టుటకు ప్రయత్నించారు. మాతో యుద్ధం చేస్తే తెలుస్తుంది యుద్ధం అంటే ఏమిటి? అని అన్నారు. చివరికి వారిని ఏమి అనకుండా హుజూర్ (స) అనుచరుల ఒక బృందాన్ని తీసుకొని బనూ ఖైఅయిన్‌ఖా వారి కోటల వైపు బయలుదేరినారు. ఇది వారికి లభించిన చివరి అవకాశం. ఇప్పుడైన వారు తమ తప్పును అంగీకరించవలసింది. కాని వారు యుద్ధానికి సిద్ధపడ్డారు.

మొత్తానికి యుద్ధం ప్రకటించారు. ముసల్మానులు మరియు యూదులు ఒకరి ముందు మరొకరు నిలబడ్డారు.

ఆ కాలంలో కోటలలో తల దాచుకొని సురక్షితముగా కూర్చోవడం కూడ యుద్ధ విధానాలలో ఒక విధానంగా భావించేవారు. శత్రువులు కోటలను ముట్టడించేవారు. అవకాశాన్ని చూసి ఒకరు మరోకరిపై దాడు చేసుకునేవారు. ఈ క్రమంలో కోటలను ముట్టడించిన వారి సైన్యం కోటలను జయించే శక్తి లేక తమ ముట్టడిని వీడి వెనుకకు వెళ్ళిపోయేవారు. కోటలో ఉన్నవారు దానిని తమ విజయంగా భావించేవారు. లేదా కోటలో ఉన్నవారు దాడులను ఎదుర్కొలేక కోట ద్వారాలను తెరిచేవారు తమకు తాముగా విజయం సాధించిన సైనికులకు అప్పగించుకునేవారు. ఆ సమయంలో కూడ బనూ ఖైఅయిన్‌ఖా వారు కూడ ఈ విధానాన్నే అనుసరించారు. తమ కోట ద్వారాలను మూసివేసి అందులో కూర్చుండిపోయారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయా కోటలను ముట్టడించారు. 15 రోజుల వరకు పూర్తిగా కట్టడి చేశారు.

ఈ క్రమంలో బనూ ఖైఅయిన్‌ఖా వారి పూర్తి శక్తిసామార్థ్యములు, గర్వం అన్ని అణిగిపోయాయి. అందువలన వారు తమ సంపదనంతయు ముసల్మానులకు అప్పగించే నిబంధనతో మరియు వారి ప్రాణాలు, కుటుంబ సభ్యులు ముసల్మానులకు అప్పగించము అనే నిబంధనతో కోట ద్వారాలు తెరుచుటకు సిద్ధమైనారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారి నిబంధనలను అంగీకరించారు. ఎందుకనగా మూసా (అ) ధర్మశాస్త్రం ప్రకారం వారందరు హత్య చేయబడుటకు అర్హులు. ఒప్పందం ప్రకారం వారందరిపై మూసా(అ) గారి ధర్మశాస్త్రమే అమలుపర్చబడేది. కాని ఆ తెగవారిది ఇది మొదటి నేరం కావున, దయ, కరుణా స్వభావులైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మొదటి నేరానికి చివరి నేరానికి విధించినట్లుగా శిక్షను విధించుటకు సుముఖముగా ఉండేవారు కాదు. కాని మరోవైపు ఇలాంటి ఒప్పంద భంగీకులు, శత్రువు తెగలు మదీనాలో ఉండడం ప్రక్కన ఉన్నటు వంటి పాముకు తక్కువేమి కాదు. ప్రత్యేకించి ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందిన ఒక దాంబిక సమూహం ముందు నుండే మదీనాలో ఉన్నది. మరోవైపు అరబ్ మొత్తం వ్యతిరేకించడం వలన ఆ వ్యతిరేకత ముసల్మానులకు కూడ ఒక తల నొప్పిగా మారింది.

ఇలాంటి పరిస్థితులలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖైఅయిన్‌ఖా తెగవారిని మదీనా వదిలి వెళ్ళమని తీర్పునివ్వడమే సమంజసం. ఈ శిక్ష వారి నేరపు దృష్ట్యా మరియు నాటి కాలపు పరిస్థితుల దుష్ట్యా చూసినచో చాలా చిన్న శిక్షగా చెప్పుకోవచ్చును. నిజానికి ఆ శిక్షలో కూడ కేవలం శాంతిభద్రతలు, సురక్షణ చర్యలకు మాత్రమే ప్రాధాన్యతనివ్వడం జరిగింది. వాస్తవానికి చూసినచో అరబ్‌కు చెందిన వలసవాద తెగలు ఒక ప్రాంతాన్ని వీడి మరొక ప్రాంతానికి వెళ్ళడం అంత పెద్ద విషయమేమి కాదు. అది కూడ ఏలాంటి ఆస్తులు, తోటలు, భూములు లేని తెగలవారికి ఇంకా కష్టమేమి కాదు. బనూ ఖైఅయిన్‌ఖా వారిది కూడ ఇదే పరిస్థితి. అది కూడ తెగ వారందరు ఎంతో శాంతియుతముగా, సురక్షితముగా ఒకచోటు వీడి మరొక చోటుకు వెళ్ళే అవకాశం కల్పించడం జరిగింది. అందువలన బనూ ఖైఅయిన్‌ఖా తెగవారు ఎంతో ప్రశాంతంగా మదీనాను వీడి సిరియాకు వెళ్ళారు. వారి ప్రయాణంను గూర్చి తగిన జాగ్రతలు మరియు ఏర్పాట్లను గూర్చిన బాధ్యతలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులైన ఉబాదహ్ బిన్ సామిత్ గారికి అప్పగించారు. వీరు వారి మిత్రపక్షానికి చెందినవారు. కావున ఉబాదహ్ బిన్ సామిత్ రజి కొంత దూరం వరకు బనూ ఖైఅయిన్‌ఖాతో కలిసి ప్రయాణించారు. ఆ తరువాత వారిని సురక్షితముగా ముందుకు సాగనంపి , అక్కడి నుండి వారు తిరిగి వచ్చారు. ముసల్మానులకు కేవలం ఆయుధాలు మాత్రమే యుద్ధ సంపదగా లభించాయి. ఆ ఆయుధాలు కూడ వారి వారి వృత్తులకు అనుగణముగా గలవు.

బనూ ఖైఅయిన్‌ఖాను గూర్చిన మరికొన్ని కథనాలు ఈ విధముగా గలవు. వారు తమ కోటల ద్వారాలను తెరిచి తమను తాముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు లొంగిపోయినప్పుడు వారి ఒప్పంద భంగానికి, దుష్టత్వములకు, తిరుగుబాటుకు కారణంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిలోని యుద్ద వీరులందరికి శిక్షగా హత్య చేయించాలని నిర్ణయించుకున్నారు. కాని దాంబికుల నాయకుడైన అబ్దుల్లాహ్ బిన్ ఉబైయి బిన్ సులూల్ చేసిన అభ్యర్థన వలన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ నిర్ణయాన్ని మార్చుకున్నారు. కాని " (ఇందుకు ఎలాంటి ఆధారం లేదు) అన్వేషకులు ఈ కథనాలను సరైనవిగా భావించలేదు. "………… ఎందుకనగా ఇతర కథనాల దృష్ట్యా బనూ ఖైఅయిన్‌ఖా వారు తమ మరియు తమ కుటుంబ సభ్యుల ప్రాణాలను కాపాడాలనే నిబంధనతోనే ద్వారాలు తెరుచుటకు ముందుకు వచ్చారు. ఆ నిబంధనను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వీకరించారు. కావున నిబంధనను స్వీకరించిన తరువాత రెండవ విధానంను ఎంచుకోవడం అనేది అసాధ్యం. " మరల వారిని హత్యచేయాలని ప్రయత్నించడం. అందుకే ఇది అసత్యమని పేర్కొన్నారు. "కాని బనూ ఖైఅయిన్‌ఖా వారే స్వయముగా తమ ప్రాణాలను కాపాడమని నిబంధనను తెల్పడంను చూసినచో వారి నేరానికి వారికి మరణశిక్షయే పడుతుందని వారు కూడ అర్థం చేసుకున్నారు అని తెలుస్తుంది. కాని వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను క్షమించమని వేడుకున్నారు. ఈ నిబంధనను అంగీకరింప జేసుకున్న తరువాతనే వారు కోట

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

ద్వారాలను తెరువాలనుకున్నారు. తద్వారా వారు మరణశిక్ష నుండి బయట పడవచ్చును అని భావించారు. నిజానికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తమ కరుణా స్వభావంతో వారిని క్షమించివేశారు. కాని దేవుని దృష్టిలో వారు మాత్రం తమ నేరాలకు మరియు దుష్టత్వములకు బదులుగా ఈ ప్రపంచంలో జీవించే అర్హతను కోల్పోయారు. ఈ క్రమంలోనే మరికొన్ని కథనాలు ఇలా గలవు. వారు ఏ ప్రాంతానికి వలస వెళ్ళారో ఆ ప్రాంతంలో వారు ఒక సంవత్సరం కూడ జీవనం కొనసాగించక ముందే వారిలో ఒక మహామ్మారి వ్యాపించింది. ఫలితముగా వారి తెగలో ఉన్న వారందరు ఆ మహామ్మారికి గురై మట్టిలో కలిసిపోయారు. "

(సీరతు ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ సాహెబ్జాదహ్ మిర్జా బషీరు అహ్మద్ సాహెబ్ గారు ఎం.ఏ రజి. పుట 457-461)

అందరు చనిపోయారు. ఈ బనూ ఖైఅయిన్‌ఖా యుద్ధం హిజ్రి2వ సంవత్సరంలోని జుల్ హజ్ మాసంలో జరిగింది. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ సాహెబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 461) మొత్తానికి హజ్రత్ హమ్జా రజి కూడ ఈ యుద్ధంలో పతాకమును పట్టుకున్నారు.

హజ్రత్ హమ్జా రజి అమరత్వంను గూర్చి గతంలో కూడ వివరముగా ప్రస్తావించడం జరిగింది. వీరు ఉహద్‌లో అమరులైనారు. ఈ విషయంను గూర్చిన సమాచారంను అల్లాహ్ తాలా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ముందుగానే ఒక దైవ స్వప్నం ద్వారా తెలిపాడు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహ్ అన్‌హు ఈ విధముగా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ స్వప్నంను చూసి ఇలా తెలిపారు. నేను ఒక దైవ స్వప్నాన్ని చూశాను. నేను ఒక గొర్రెపోతును వెంబడిస్తున్నాను. నా ఖడ్గపు కొన విరిగిపోయింది. దానిని నేను ఈ విధముగా అర్థం చేసుకున్నాను. నేను ఖురైష్‌ల నాయకుడిని హత్య చేస్తాను. అనగా వారి సైన్యాధ్యక్షుడిని చంపివేస్తాను. ఇక ఖడ్గపు అంచు విరిగిపోవడం అనగా నా కుటుంబ సభ్యులలో ఎవరో ఒకరు మృతి చెందుతారు. మొత్తానికి హజ్రత్ హమ్జా రజి అమరులైనారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్యారాధుల నాయకుడు పతాకంను పట్టుకున్న వాడైన తల్హాను హతమార్చినారు.

(అల్ ముస్తద్రికు అలా సహీయైయిన్ లిల్ హాకిమ్, భాగం 5, పుట 1834, కితాబు మాఅరుఫతు స్సహాబ, హదీస్ సంఖ్య 4896, ప్రచురణ మక్తబ నజారుల్ బాజర్ రియాజ్).

హజ్రత్ హమ్జా రజి వీరమరణం పొందిన తరువాత వారి శరీర భాగాలను కోసివేశారు. వారి రూపురేఖలను మార్చినారు. ముక్కు, చెవులను కోసివేశారు. వారి కడుపును కోసి ప్రేగులను బయటికి తీశారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఆ స్థితిని చూసినప్పుడు తీవ్ర ఆందోళనకు గురైనారు. బాధపడ్డారు. ఆ బాధలో ఇలా అన్నారు. అల్లాహ్ తాలా నాకు ఖురైష్‌లపై విజయాన్ని ప్రసాదించినచో నేను వారి నాయకులలో 30 మందివి శరీర భాగాలను కోసివేయిస్తాను. కాని మరి కొన్ని కథనాల దృష్ట్యా చూసినచో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిలోని 70 మందివి శరీర భాగాలను కోసివేయిస్తాను అని ప్రమాణం చేశారు. అప్పుడు ఈ సూక్తి అవతరించినది. వ ఇన్ ఆఖబ్‌తుమ్ ఫ ఆఖిబూ బిమిసిలి మా ఊఖిబ్‌తుమ్ బిహీ వల ఇన్ సబర్‌తుమ్ లహువ ఖైరున్ ల్లి స్సాబిరీన్ (అన్నహల్: 127) అనగా ఒకవేళ నీవు శిక్షించదలచినచో నీపై ఎంతగా దౌర్జన్యం చేయడం జరిగిందో అంతగానే శిక్షించుము. ఒకవేళ నీవు సహనంను పాటించినచో నిశ్చయముగా సహనంను పాటించు వారి కొరకు ఉత్తమ ప్రతిఫలము గలదు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు సహనంను పాటించుదాం, చేసిన ప్రమాణానికి పరిహారంను చెల్లించుదాం అని అన్నారు. (అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతు స్సహాబ, భాగం 1, పుట 426, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహ్ అన్హుమా ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నిన్న రాత్రి నేను స్వర్గంలో విహరిస్తున్నాను. హుజూర్ (స) ఆ దృశ్యాన్ని చూశారు. నేను అక్కడ చూసిన దృశ్యాల ప్రకారం జాఅఫర్ దేవదూతలతో కలిసి విహారం చేస్తున్నారు. హమ్జా రజి ఒక గద్దిపై ఆనుకొని కూర్చున్నారు. (ముస్తద్రికు అలా సహీయైయిన్, లిల్ హాకిం, భాగం 5, పుట 1832, కితాబు ముఆరుఫతు స్సహాబ, హదీస్ సంఖ్య 4890 ప్రచురణ మక్తబ నిజారుల్ బాజార్ రియాజ్).

హజ్రత్ అనస్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం రోజున హజ్రత్ హమ్జా రజి ప్రక్క నుండి వెళ్ళారు. వారి ముక్కు, వారి చెవులు కోసి వేయబడ్డాయి. అలా వారి శరీర రూపురేఖలను మార్చివేశారు. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. ఒకవేళ నాకు సఫియాను గూర్చిన బాధ, ఇబ్బందులు లేనిచో నేను వారిని అక్కడే వదిలి వేసేవాడిని. చివరికి అల్లాహ్ తాలాయే వారి పార్థివ దేహాన్ని పక్షులు, గ్రద్దల ద్వారా సమాధి చేయించేవాడు. ఆ తరువాత హుజూర్ (స) వారిని ఒక దుప్పటిలో చుట్టి సమాధి చేశారు. (ముస్తద్రికుల్ అలా సహీయైయిన్ లిల్ హాకిమ్, భాగం 5, పుట 1831, కితాబుల్ మాఅరుఫతు స్సహాబ, హదీస్ 4887, ప్రచురణ మక్తబ నజారుల్ బాజ్ రియాజ్)

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హమ్జా రజి గారి అమరత్వం మరియు వారి పార్థివ దేహాన్ని చూసి చాలా భావోద్వేగానికి గురైనారు. ఆ విషయంను గూర్చి మరియు కేవలం హుజూర్ (స) స్వయముగా సహనంను పాటించడమే గాకుండా హజ్రత్ హమ్జా రజి గారి సోదరి మరియు మేనత్తలను కూడ సహనంను పాటించునట్టు చేసిన విషయాన్ని గూర్చి గతంలోనే ప్రస్తావించడం జరిగింది. ఆ తరువాత ఏడ్పిబొబ్బలు పెట్టే అన్సార్ మహిళలను అలా ఏడ్వకుండా నిలవరించడం వంటి ఘటనలను హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్అర్రాబేహ్ రహ్మహుల్లాహ్ గారు తమ ఖిలాఫత్ కంటే ముందే ఒక జల్సా సాలాన ఉపన్యాసంలో ఎంతో గొప్పగా వివరించారు. ఇప్పుడు నేను ఆ విషయాన్ని ప్రస్తావించుతాను. తద్వారా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉన్నతమైన సుగుణాలను గూర్చి కూడ తెలుస్తుంది. మొత్తానికి ఆ విషయాన్ని ఇక్కడ ప్రస్తావించడం చాలా ముఖ్యం. అంతకు ముందు హదీస్‌లను ఆధారం చేసుకొని కొంత మేరకు ప్రస్తావించడం జరిగింది.

ఇలా తెలిపారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ హమ్జా రజిపట్ల ఉన్న ప్రేమ ఈ పదాల ద్వారా తెలుస్తుంది. ఆ పదాలను ఉహద్ రోజున సాయంత్రం వేళ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హమ్జా రజి పార్థివ దేహం వద్ద నిలబడి పలికారు. హుజూర్ (స) ఇలా పలికారు. ఓ హమ్జా! ఈ రోజు నాకు వచ్చినంత కోపంను, నీ మృతదేహం వద్ద నిలబడడం వలన నాకు కల్గిన బాధను అల్లాహ్ తాలా రాబోయే రోజులలో ఎన్నడు కల్గించకుండా ఉండుగాకా!. ఆ సమయంలో హుజూర్ (స) గారి మేనత్త మరియు హజ్రత్ హమ్జా రజి గారి సోదరి కూడ ఆ వార్త విని అక్కడికి పరుగెత్తుకుంటూ వచ్చారు. కాని వారు సహనాన్ని ఎక్కడ కోల్పోతారో అనే భయంతో ముందుగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మృతదేహాన్ని చూడడానికి అనుమతించలేదు. కాని వారు సహనంను పాటిస్తామని వాగ్దానం చేసిన తరువాత వారికి అనుమతినిచ్చారు. మొత్తానికి వారు హజ్రత్ హమ్జా రజి మృతదేహం వద్దకు చేరుకున్నారు. దేవుని సింహస్వప్నం, ప్రవక్త సింహస్వప్నం, తమ ప్రియమైన సోదరుడి మృత దేహాన్ని తమ ముందు పడి ఉండడాన్ని చూశారు. దుష్టులు వారి యదను చీల్చి కాలేయాన్ని బయటికి తీశారు. అంతేగాకా ముఖాన్ని కూడ గుర్తుపట్టకుండా చాలా దారుణంగా గాయపర్చినారు. ఆ మృత దేహాన్ని చూసిన ప్రతి ఒక్కరి గుండె అక్కడే ఆగిపోయేది. కాని సఫియా తమ సహనపు వాగ్దానంను నెరవేర్చినారు. ఎలాంటి నిస్సహనపు పదాన్ని నోటి నుండి వెలువడ కుండా జాగ్రత పడ్డారు. కాని కన్నీటిని ఎలా ఆపుకోగలరు?. అందుకే ఇన్నా లిల్లాహి చదివారు. ఏడుస్తూ ఏడుస్తూ అక్కడే కూర్చున్నారు. పరిస్థితి ఏ విధముగా ఉన్నదనగా బాధతయు మౌనంగా కన్నీటి దారుల రూపంలో వెలువడ సాగింది. కథకుడు ఇలా తెలిపాడు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ప్రక్కనే కూర్చొని ఉన్నారు. కావున హుజూర్ (స) కన్నుల వెంట కూడ కన్నీరు దారలుగా కారసాగాయి. హజ్రత్ సఫీయా రజి గారి కన్నీరు ఆగిన తరువాతనే హుజూర్ (స) గారి కన్నీరు కూడ ఆగిపోయాయి. హజ్రత్ సఫియా రజి గారి కన్నుల వెంట కన్నీరు కొనసాగినచో హుజూర్ (స) కన్నుల నుండి కూడ కన్నీరు కారిపోయేవి. కొంత సమయం అలాగే గడిచిపోయింది. ఆc హుజూర్ (స) మరియు హుజూర్ (స) గారి కుటుంబ సభ్యుల బాధ కేవలం కొంత మౌన ప్రదమైన కన్నీరు తప్ప మరే విధముగా వెలువడలేదు. ఇదే ప్రవక్త (స) గారి సాంప్రదాయం.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలోకి ప్రవేశించు సమయానికి మదీనా నగరం మొత్తం శోఖ సముద్రంలో మునిగియున్నది. ప్రతి ఇంటి నుండి ఉహద్ యుద్ధంలో అమరులైన వారిని గుర్తుచేసుకొని ఏడుస్తున్న అరుపులు వినిపించేవి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ అరుపులను విని " హంజా కోసం ఏడ్చేవారు ఎవరు లేరు కదా?. అవును హంజా కోసం ఎవరు ఏడ్చెదరు?. ప్రవక్త కుటుంబ సభ్యులకు ఉదయం, సాయంత్రం సహనంను పాటించుమని సూచించడం జరుగుతుంది" అని పలికారు. హుజూర్ (స) గారి బాధతప్త ఈ పదాలను విన్నటు వంటి కొందరు అన్సారులు తల్లడిల్లిపోయారు. వెంటనే తమ తమ ఇళ్ళకు పరుగులు తీశారు. ఆపై తమ భార్యలతో మీరు ఇతరులను గూర్చి ఏడ్వడం మానుకొని హంజా కోసం ఏడ్వండి అని ఆదేశించారు. చూస్తుండగానే నలువైపుల నుండి హంజా

కోసం ఏడుస్తున్న అరుపులు పెద్ద పెద్దగా వినబడ సాగాయి. అలా ప్రతి ఇంటి నుండి హంజా రజి కోసం ఏడుస్తున్న అరుపులు వినిపించ సాగాయి. అన్సారులకు చెందిన మహిళలు హంజా రజి గారిని గూర్చి గొప్పగా చెప్పుకుంటూ కన్నీరు కార్చేవారు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టూ చేరుకోవడం ప్రారంభించారు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఏడుస్తున్న అరుపులను విని బయటికి వచ్చి చూశారు. అన్సారుల మహిళలు ఒకచోట గుమికూడారు. వారు చూపిస్తున్న సానుభూతి వలన హుజూర్ (స) వారి కోసం దుఆలు చేశారు. కృతజ్ఞతలు తెలిపారు. కాని వెంటనే మృతులను గూర్చి గగ్గోలు పెట్టుతూ ఏడ్వకూడదు అని తెలిపారు. మొత్తానికి ఆ రోజు నుండి మృతుల వద్ద గగ్గోలు పెడుతూ ఏడ్చే సాంప్రదాయంను రద్దుచేయబడింది. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పాదాల చెంతమన ప్రాణాలు అర్పించబడుగాకా!. ఎంత గొప్ప సుగుణాల అధ్యాపకులు. ఆధ్యాత్మిక ఆకాశం నుండి మనకు ధర్మాన్ని నేర్పించుటకు అవతరించారు. ఎంత గొప్ప దూరదృష్టి మరియు విజ్ఞత గలవారు. వారి దృష్టి మానవ స్వభావపు పాతాళం వరకు చేరుకుంటుంది. ఒకవేళ ఆ రోజున అన్సారుల మహిళలు అమరులైన వారి కోసం ఏడుస్తుండగా అలా గగ్గోలు పెట్టుచూ ఏడ్వకూడదు అని ఆ౦ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అడ్డుకోనక పోయినచో బహుశా చాలా మంది హృదయాలు ఆ రోజున పగిలిపోయేవి. ఈ సహనం వారి కోసం సహన పరీక్షగా మారిపోయేది. కాని చూడండి! ఎంతో గొప్ప వివేకముగా హుజూర్ (స) వారి దు:ఖాన్ని ముందుగా తమ పిన్నాన్న హంజా వైపు మరల్చినారు. ఆ తరువాత అలా దు:ఖించకూడదని నచ్చజెప్పారు. అనగా తమ పిన్నాన్న కోసం అలా ఏడ్వకూడదని చెప్పినట్లుగా చెప్పారు.

అల్లాహ్ తాలా ఎన్నిక అల్లాహ్ తాలా ఎన్నికగానే ఉంటుంది. చూడండి! తమ ప్రాణుల కోసం ఇంత గొప్ప హితోపదేశాన్ని బోధించునట్టి అవతారున్ని పంపాడు. మానవ స్వభావ అంతరంగికాలను తెలుసుకునే అల్లాహ్ తమ ప్రియ దాసుల అంతరంగికాల పట్ల కూడ చాలా ప్రత్యేక శ్రద్ధను కనబర్చినాడు.

ఆ౦ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ విశిష్టతలపై మన దృష్టి పడినచో గుండె యదలో కొట్టుకుంటుంది. ఆకర్షింపబడుతుంది. నిస్సందేహముగా మనస్సులో నుండి ఈ పదాలు అనగా మా ప్రాణాలు, మా సిరి సంపదలు, మా సంతానం మొత్తం నీ పాదాలకే అంకితం అనేవి వినబడుతాయి. ఓ అల్లాహ్ ప్రవక్త! మీపై లక్షలాది దరూదులు, కోట్లాది సలాములు. ఓ సౌందర్య సుగుణాల సముద్రమా! నీకు అంచు లేదు, నీకు అంతం లేదు. ఓ అల్లాహ్ ప్రవక్త! మీపై లక్షలాది దరూదులు, కోట్లాది సలాంలు. భూమ్యాకాశాల ఏకేశ్వరుడైన అల్లాహ్ ప్రమాణం! ఈ భూమ్యాకాశంలో అతని ప్రాణులందరిలో నీకు సాటి ఎవరులేరు. నీకు సామానం ఎవరు లేరు, ఉండరు, ఒక ఉండరు కూడ.

(ఖుత్బాతే తాహిర్, జల్సాసాలాన ఉపన్యాసం, ఖిలాఫత్ కంటే ముందు, సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మ . పుట 364-366, తాహిర్ ఫౌండేషన్ 2006)

హజ్రత్ హంజా రజి గారి ప్రస్తావనలో ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శత కూడ ప్రస్తావించబడింది. ఈ ప్రస్తావన ఇంతటితో ముగిసి పోతుంది.

ఇక కొందరు ఇతర అనుచరులు ఉన్నారు. వారి ప్రస్తావన కూడ ఇన్షా అల్లాహ్ తరువాత కొనసాగుతుంది.

ఎల్లుండి నూతన సంవత్సరం ప్రారంభం కాబోవుచున్నది. ఇన్షా అల్లాహ్. ఈ నూతన సంవత్సరంలో అల్లాహ్ తాలా శుభములను కురిపించాలని, అతని శు భములన్నింటిని మనకే అనుగ్రహించాలని, జమాఅత్ కూడ అన్ని విధాలుగా శు భప్రదముగా కొనసాగాలని, శత్రువుల పన్నాగాలన్నింటిని అల్లాహ్ తాలా మట్టిలో కలపాలని దుఆలు చేయండి. ప్రపంచంలో విస్తరించిన జమాఅత్‌లన్నిటికి గతంలో కంటే ఎక్కువగా తమ జీవిత పరమార్థమును నెరవేర్చు భాగ్యమును అల్లాహ్ తాలా కల్పించుగాకా! ఆమీన్.

అదే విధముగా సాధారణముగా కూడ ప్రపంచం కోసం దుఆలు చేయండి. అల్లాహ్ యుద్ధాల నుండి ప్రజలను కాపాడుగాకా!, పరిస్థితులు చాలా భయంకరముగా మారుతున్నాయి. వినాశనం నోటిలో తలదూర్చి కూర్చున్నారు. ప్రతి ఒక్కరు తమ ప్రయోజనాన్నే చూసుకుంటున్నారు. ఏం జరుగుతుందో తెలియదు. అల్లాహ్ తాలాయే కరుణించుగాకా!.

అదే విధముగా తమ పీడిత సోదరుల కోసం కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా రాబోయే నూతన సంవత్సరంలో అన్ని రకాల శత్రుత్వాల, దుష్టత్వాల నుండి అహ్మదియ్య జమాఅతును కాపాడుగాకా! ఆమీన్.

(1వ పేజీ తరువాత)

ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా తెలిపారు: మీలో ఎవరైతే మీ భార్యతో ఉత్తమముగా వ్యవహరిస్తారో వారే ఉత్తమమైన వ్యక్తి. నేను మీ అందరి కంటే ఎంతో ఉత్తమముగా నా శ్రీమతులతో ఉన్నతముగా వ్యవహరించువాడను.

ఇరుగు పొరుగు వారితో, తల్లిదండ్రులతో, సమీప బంధువు మిత్రులతో, అనాథలతో మరియు పేదవారితో సత్ప్రవర్తనతో వ్యవహరించాలని ఖుర్‌ఆన్ మజీదు లో గలదు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. జిబ్రాయిల్ ఎల్లప్పుడు నాతో ఇరుగు పొరుగు వారితో మంచిగా వ్యవహరించాలని హితోపదేశం చేసేవాడు. ఎంతగా అనగా వారిని ఎక్కడ నాకు వారసులుగా ప్రకటిస్తారో అనే ఆలోచనలు కూడ నాలో కలుగ సాగాయి. ఇరుగుపొరుగు వారితో మంచిగా వ్యవహరించాలని, వారి మంచి చెడులను చూసుకొను విషయంను గూర్చి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పదే పదే బోధించారు. ఈ అంశంలో చాలా హదీసులు మనకు అందుబాటులో ఉన్నాయి.

ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఒకరు మరొకరికి అస్సలాము అలైకుం చెప్పుకోవాలని పదే పదే సూచించారు. నిజానికి దాని అర్థం శాంతిని చేకూర్చుగాకా!. అదే విధముగా రహదారుల హక్కులను నెరవేర్చుమని కూడ తెలిపారు. శాంతి స్థాపనకు ఇదొక గొప్ప ఆధారం. మరల వారు అనారోగ్యముగా ఉన్నవారిని పరామర్శించండి అని, మృతులకు స్నానాలు చేయించి , సమాధి చేయండి అని, జనాజ నమాజులలో పాల్గొనండి అని, మృతదేహాన్ని గౌరవించాలని, ఈర్ష్య పడకూడదని, చిన్నవారితో ప్రేమతో వ్యవహరించాలని, పెద్దవారిని గౌరవించాలని, దేవుని ప్రాణుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని కూడ ఆదేశించారు. ఈ ఆదేశాలన్నియు శాంతి స్థాపనకు పునాదులుగా నిలుస్తాయి. అంతేగాకా హుజూర్ (స) గారు జంతువులను కూడ ఏ విధముగా హింసించకూడదని బోధించారు.

ఇస్లామీయ బోధనల ఆధారముగా ప్రభుత్వం మరియు పాలనపరమైన హక్కులను బాధ్యతలను చెల్లించాలని కూడ హుజూర్ (స) ఆదేశించారు. ప్రజల ప్రాథమిక హక్కులను ఉదాహరణకు అవసరమైన సరుకులు, దుస్తువులు, నివాసం వంటి మౌలిక సదుపాయాలను సమకూర్చడం వంటివి నెరవేర్చాలి. ఖుర్‌ఆన్ కరీంలోని త్వాహా అధ్యాయంలో ఈ అంశాలను గూర్చి బోధించడం జరిగింది. ఇవి ప్రభుత్వం యొక్క ప్రధానమైన బాధ్యతలు. లేనిచో ప్రజలలో అభద్రతభావం, అందోళన వంటివి ఏర్పడుతాయి. ఫలితముగా అనేక నేరాలు పుట్టుకొస్తాయి.

అదే విధముగా ప్రజలకు ఉపాది కల్పించడం కూడ ప్రభుత్వ బాధ్యతయే. అప్పుడే ప్రజలు యాచించకుండా ఉంటారు. ఈ క్రమంలోనే ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా నిర్దేశించిన హక్కులను నెరవేర్చినట్లుగానే కష్టపడి సంపాదించుకోవడం కూడ మానవుని బాధ్యతయే. మరల ఇలా తెలిపారు. తమ చేతులతో కష్టపడి సంపాదించుకున్న ధనంను మించి మరేదియును ఉత్తమమైన సంపాదన అనబడదు.

ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత ఏమిటనగా ప్రజలతో న్యాయబద్ధముగా, ధర్మ బద్ధముగా వ్యవహరించవలెను. దౌర్జన్యాన్ని నిర్మూలించాలి. నేటి కాలంలో న్యాయం, ధర్మం కనుమరుగు కావడం వలనే అశాంతి, ఆందోళనలు నెలకొంటున్నాయి. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చివరి ప్రసంగంలో ముసల్మానులందరిని ఉద్దేశించి ఈ విధముగా ఆదేశించారు. ఏ అరేబియుడికి ఏ అరేబియేతరుడిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. అదే విధముగా ఏ అరేబియేతరుడికి ఏ అరేబియుడిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. ……….. హుజూర్ (స) మరల ఇలా వివరముగా తెల్పినారు. ప్రజలందరిని ఎలాంటి తారతమ్యాలు లేకుండా సమానంగా చూసుకోవాలి. ఎలాంటి రాగద్వేషాలు లేకుండా అందరికి సమానమైన హక్కులను కల్పించాలి. ఇవి ఎంతో ప్రాథమికమైన, సువర్ణాక్షరాలతో లిఖించబడిన నిబంధనలు. వీటి ద్వారనే అంతర్జాతీయ్య శాంతి భద్రతలు, సమానత్వపు భావనలు పెంపొందుతాయి.

(అంతర్జాతీయ్య స్థాయి సంబంధాలు) నేటి కాలంలో ప్రతి అగ్రరాజ్యం తమ కంటే చిన్న రాజ్యాన్ని అణగద్రొక్కాలని చూస్తుంటుంది. తగాదలు, యుద్ధాలు నెలకొనడానికి కారణం కూడ ఒక దేశం మరొక దేశంపై దురాశ, దుర్భిద్ధితో చూడడమే. లేదా ఒక దేశం మరొక దేశం నుండి అక్రమముగా ప్రయోజనాలను పొందాలని చూడడం, మరియు ఆ దేశాన్ని అధీన పర్చుకొని దానిపై అధికారం చెలాయించాలని ప్రయత్నించడం కూడ ఒక కారణంగానే చెప్పుకోవచ్చును. ఇస్లాం ఇలాంటి వాటిని ఖండిస్తుంది.

(ధార్మిక పరమైన సత్సంబంధాలు) శాంతి భద్రతల కోసం మతపరమైన సామరస్యత కూడ చాలా ప్రాధానమైన పాత్రను పోషిస్తుంటుంది. అల్లాహ్ తాలా

ఇలా తెల్పుచున్నాడు. అతడు సకల లోకాల సంరక్షకుడు. అంతేగాని ముసల్మానుల సంరక్షకుడు మాత్రమే కాదు. అతడు అన్ని జాతులలో అవతార పురుషులను పంపినాడు. మరల ఇలా తెల్పినాడు. లా ఇక్రాఅ ఫిద్దీన్ అనగా ధర్మం విషయంలో ఎలాంటి బలవంతం ఉండదు. ఇస్లామీయ యుద్ధాలు కేవలం ఎదురు దాడులు మాత్రమే. అల్లరులను దూరం చేసి శాంతి భద్రతలను నెలకొల్పడం కోసమే చేయబడ్డాయి. ఇస్లాం అన్ని మతాల అవతార పురుషులను గౌరవించాలని బోధిస్తుంది. ఎంతగా అనగా విగ్రహాలను కూడ దూషించకూడదని ఆదేశిస్తుంది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు.

“ నేడు ఈ బాధ్యత మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జమాఅత్‌కు అప్పగించబడింది. ఒకవేళ మనం మన ఇళ్ళ నుండి అంతర్జాతీయ్య స్థాయి మేరకు మనం మన వ్యవహారశైలిని చక్కదిద్దుకోనిచో మనం మన సంతానంనకు, ప్రపంచపు శాంతి భద్రతలకు ఎలాంటి హామియే ఉండదు. అల్లాహ్ తాలా మనకు ప్రపంచాన్ని ఆంధాకారం నుండి తేజస్సువైపుకు తీసుకవెళ్ళడానికి కారకులను చేయుగాకా!. ఎంతో ఉత్తమముగా మనకు మన బాధ్యతలను నెరవేర్చు భాగ్యాన్ని కల్పించుగాకా!.”

(జల్సాసాలాన ముగింపు ప్రసంగం, దివి 21 ఆగష్టు 2022)

ఆ తరువాత గౌరవనీయులైన మునీర్ అహ్మద్ ఖాదిము, ఎడిష్నల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ దక్షణ భారతదేశం గారు “ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు అల్లాహ్ తాలా పై గల నమ్మకం, ఆమోదిత దుఆల దర్పణం లో ” అనే శీర్షికపై ప్రసంగించారు. వారు ఇలా తెలిపారు. అల్లాహ్ తాలాపై నమ్మకాన్ని ఏర్పర్చుకోవడం, అతని ఆస్థానంలో దుఆలు చేస్తూ మోకరిల్లడం వంటివి నిజానికి రెండు చాలా ముఖ్యమైన అంశాలు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

ఏ వ్యక్తి అయితే దైవనామ స్మరణలో మునిగి యుంటాడో అతడే దేవునిపై నమ్మకాన్ని కల్గియున్నవాడు అవుతాడు. ఒక విధముగా చెప్పదలచినచో దేవునిపై నమ్మకాన్ని కుదుర్చుకోవడం కోసం దైవనామాన్ని స్మరించుకోవడం తప్పని ఒక నిబంధన. ఎందుకనగా ఎప్పటి వరకైతే ఇతరులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారిపైనే నమ్మకాన్ని పెంచుకుంటారో అప్పటి వరకు వారిలో అల్లాహ్ పై స్వచ్ఛమైన నమ్మకం కలుగదు. ఎప్పుడైతే దేవునితో సంబంధాలు కొనసాగిస్తాడో అప్పుడే ప్రపంచంతో సంబంధాలను తెంచుకుంటాడు. దేవునితో మమేకం అవుతాడు. సంపూర్ణ నమ్మకం ఏర్పడినప్పుడే ఇది సాధ్యమవుతుంది. మన ప్రియప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణముగా దైవస్మరణలో మునిగిపోయినట్లుగానే సంపూర్ణ నమ్మకాన్ని కూడ కల్గియున్నారు. ఈ కారణం చేతనే ఎంతో విశిష్టపరులైన జాతుల, తెగల నాయకులకు కూడ ఏ మాత్రం భయపడలేదు. వారి వ్యతిరేకతలకు కూడ ఏ మాత్రం ప్రభావితం చెందలేదు. హుజూర్ (స) గారికి అల్లాహ్ తాలా పై అందరి కంటే ఎంతో ఎక్కువ నమ్మకం ఉండేది. అందుకే ఇంతగొప్ప వైభవోపేతమైన బరువు, బాధ్యతలను హుజూర్ (స) ఎత్తుకున్నారు. ప్రపంచ మొత్తం వ్యతిరేకించినా, వారి వ్యతిరేకతలను పట్టించుకోలేదు. ఇది నమ్మకంనకు చాలా గొప్ప ఆదర్శం. ఇందుకు ఉదాహరణ ప్రపంచంలో ఎక్కడ కూడ కనిపించదు. అందుకే అందులో దేవున్ని ఇష్టపడుతూ ప్రపంచాన్ని వ్యతిరేకించడం జరుగుతుంది. కాని ఈ పరిస్థితి దేవున్ని చూడనంత వరకు ఏర్పడనే ఏర్పడదు. ఆ తరువాతనే ఇతర ద్వారాలు తెరుచుకుంటాయి అనే నమ్మకం ఏర్పడాలి. ఈ స్థాయి మేరకు చెందిన నమ్మకం కుదురినప్పుడే ఒకరు తమ బంధువులను కూడ దేవుని మార్గంలో శత్రువులుగా మల్చుకుంటారు. ఎందుకనగా దేవుడు మరొకరిని మిత్రులను చెస్తాడనే నమ్మకాన్ని వారు కల్గియుంటారు. అంతకంటే ఉత్తమమైన ఆస్తులు లభిస్తాయనే నమ్మకంతోనే తమ సంపదనంతయు సమర్పించుకుంటారు.

సారంశమేమనగా దేవుని ప్రీతికి ప్రాధాన్యతనివ్వడమే దేవునిలో లీనమవడం అనబడుతుంది. అప్పుడే దైవ స్మరణ, దైవంపై నమ్మకం సమపాళ్ళలో ఉంటాయి. దేవునిలో లీనమవడానికి నమ్మకం కావాలి. నమ్మకానికి దైవ స్మరణ నిబంధన. ఈ విషయంలో ఇదే మా అభిమతం. ” (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 554)

ఆ తరువాత వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి అల్లాహ్ తాలాపై ఉన్నటు వంటి నమ్మకాన్ని మరియు ఆమోదితమైన దుఆలకు చెందిన విశ్వాస గాధలను వినిపించారు. చివరిలో ఇలా తెలిపారు. అహ్మదియ్య ఖలీఫాల కాలంలో కూడ దుఆలు ఆమోదించబడ్డాయి. ఎంతో విశ్వాసభరిత ఘటనలు చోటు చేసుకున్నాయి అని తెలిపారు. ఆపై మరల ఇలా తెలిపారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టిన తరువాత అన్నిటి కంటే ముందుగా దుఆల వైపుయే శ్రద్ధను కల్పిస్తూ ఇలా అన్నారు.

“జమాఅత్ సభ్యులతో కేవలం ఒకే ఒక విన్నపం చేస్తున్నాను. నేటి రోజులలో దుఆలపై దృష్టిని కేంద్రీకరించండి. అధికముగా దుఆలు చేస్తూ ఉండండి. చాలా దుఆలు చేయండి. చాలా దుఆలు చేయండి. అల్లాహ్ తాలా తన సహాయ సహకారాలను అందించుగాకా!, అహ్మదియ్యత్‌కు చెందిన ఈ జమాఅత్ తన ప్రగతి వైపు వేగంగా ప్రయాణించు గాకా!. ఆమీన్.”

(బదర్ 29 ఏప్రిల్ 2003, పుట 15)

**మొదటి రోజుకు చెందిన రెండవ సమావేశ కార్యక్రమం: –**

మొదటి రోజుకు చెందిన రెండవ సమావేశ కార్యక్రమము సరిగ్గా మధ్యాహ్నం గం 2: 05 నిమిషాలకు ప్రారంభమైనది. ఈ సమావేశానికి గౌరవనీయులైన జలాలొద్దీన్ నయ్యర్ తహ్రీకే జదీద్ ఖాదియాన్ సదరు గారు అధ్యక్షత వహించారు. ముందుగా తౌబహ్ అధ్యాయపు 100నుండి 103 వ సూక్తి వరకు ముహమ్మద్ ఇబ్రాహీం గారు జామిఅ అహ్మదియ్య ఉపాధ్యాయులు పారయణం చేయగా, మౌల్వీ తాహిర్ అహ్మద్ తారీఖ్ నాయబ్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజీయ గారు తఫ్సీరే సఘీరు నుండి ఆ సూక్తులకు చెందిన అనువాదంను వినిపించారు. అబ్దుల్ వాసేహ్ గారు నజామత్ తాఅమీరాత్ ఖాదియాన్ సేవకులు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి పవిత్రమైన ఈ క్రింది ఉర్దూ పద్యాన్ని చదివి వినిపించారు.

కిస్ ఖదర్ జాహిర్ హై నూర్ ఉస్ మబ్దఉల్ అన్వార్ కా

బన్ రహా హై సారా ఆలం ఆయినా అబ్‌సార్‌కా.

కు చెందిన కొన్ని పంక్తులను ఎంతో మధుర కంఠంతో చదివి వనిపించారు.

ఈ సమావేశానికి చెందిన మొదటి విజ్ఞానభరితమైన ఉపన్యాసాన్ని గౌ॥ ముహమ్మద్ కరీమొద్దీన్ షాహిద్ గారు, సదరు అంజుమను అహ్మదియ్య సదరు గారు “ దేవుని ఉనికి– దైవ పరిజ్ఞాన సాధన మార్గాలు ” అనే శీర్షికపై ఉపన్యసించారు. విజ్ఞాన వంతమైన ఉపన్యాసకులు ఈ విధముగా తెలిపారు. దేవుని దైవజ్ఞానంను పొందడం కోసం ఒక ప్రత్యేక కృషి మరియు ప్రయత్నం చాలా ముఖ్యం. ఏ విధముగానైతే ప్రాపంచిక ప్రతి కార్యక్రమం కోసం చాలా కృషి చేయవలసి ఉంటుందో అదే విధముగా దేవున్ని పొందడానికి కూడ మానవుడు అంతగా కృషి చేయవలసి ఉంటుంది.

వారు దేవుని అనుగ్రహాన్ని పొందడానికి ప్రధానమైన 5 విధానాలను ఎంతో వివరముగా తెలిపారు. (1) మొదటి మార్గం అల్లాహ్ తాలాయే అనల్ మౌజూద్ అని పలుకుతూ స్వయముగా అతని ఉనికికి సాక్ష్యమివ్వడం. (2) రెండవది తమ పుణ్యదాసులపై తన గోప్య పరిజ్ఞానంను బహిర్గతం చేస్తూ తన ఉనికిని ప్రకటించు కోవాలి. (3) ప్రదర్శించబడే దేవుని శక్తి సామర్థ్యములు, మహత్యములను పరిశీలన దృష్టితో చూడడం. (4) అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేకమైన సుగుణాలు ప్రపంచంపై బహిర్గతం చేయడం. (5) దుఆలను ఆమోదించడం వలన అల్లాహ్ తాలా యొక్క ఉనికిపై అవగాహన కల్గడం.

మొదటి ఉపన్యాసం తరువాత రెండవ ఉపన్యాసాన్ని మౌల్వీ ఫిరోజ్ అహ్మద్ నయీం, ముబల్లిఘ్ ఇంచార్జు మరియు జిల్లా అమీరు దిల్లి గారు “ సీరతు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ అన్‌హు మరియు సీరతు హజ్రత్ హకీం నూరొద్దీన్ రజియల్లాహు అన్‌హు ” అనే శీర్షికపై ఉపన్యసించారు. ఉపన్యాసకుడు తన ఉపన్యాసపు మొదటి భాగంలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

అన్హు గారి విశ్వాస భరితమైన జీవిత ఘట్టాలను గూర్చి వివరించారు. ఆ వివరణలో వారు రజి ఇస్లాంను స్వీకరించిన ఘట్టాన్ని, వారి రజి గొప్ప ఆర్థిక త్యాగాలను, వారి రజి గొప్ప దానధర్మాలను గూర్చి, హజ్రత్ రసూలే అక్రం సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల వారి రజికి ఉన్నటువంటి ప్రేమాభిమానాలు, మదీనాకు ప్రస్థానం చేస్తున్న తరుణంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి తోడుగా ఉన్న విషయం, సూర్ గుహలోని ఘట్టం, యుద్ధాలలో పాల్గొనడం వంటి వారి జీవితపు ప్రధాన, ప్రాముఖ్యత గల అంశాలను గూర్చి, ఆ తరువాత వారి రజియల్లాహు అన్హు గారి ఖిలాఫత్ కాలంలో లభించిన అద్భుత విజయాలను ఎంతో గొప్పగా వివరించారు. ఉపన్యాసపు రెండవ భాగంలో ప్రథమ విశ్వాసులు హజ్రత్ హకీం నూరొద్దీన్ రజియల్లాహ్ అన్హు (ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్) గారి పావనమైన జీవిత ఘట్టాల పై ఉపన్యసించుతూ వారి రజి బైఅత్, అంకితభావం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారికి ఉన్నటు వంటి ప్రేమాభిమానాలు వంటి ఎన్నో ఆసక్తికర అంశాలను గూర్చి ప్రస్తావించారు. చివరిలో వారి ఖిలాఫత్ కాలంను గూర్చి, ఖిలాఫత్ పటిష్టత కోసం వారు చేసిన అద్భుత కార్యక్రమాలను గూర్చి కూడ ఎంతో వివరముగా తెలియజేశారు.

ఆ తరువాత వసీం అహ్మద్ గారు జమాఅత్ అహ్మదియ్యా సిరియా గారు అరబి భాషలో పరిచయ ప్రసంగం చేశారు. అట్టి ప్రసంగంపు అనువాదంను గౌ॥ జైనొద్దీన్ హామిద్ నాజిం దారుల్ ఖజా ఖాదియాన్ గారు వినిపించారు.

ఈ సమావేశపు చివరి ఉపన్యాసం " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్య నిదర్శనం– ఖుర్ఆన్ మరియు హదీస్‌ల కోణంలో" అనే శీర్షికపై గౌ॥ హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్ గారు ఎడిష్నల్ నాజిర్ ఆలా దక్షణ భారతదేశం గారు ఉపన్యసించారు. వారు తమ ఉపన్యాసంలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యతను ఖుర్ఆన్ ఆధారాల ద్వారా ప్రవేశపెట్టుచూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పక్షంలో బహిర్గతమైన ఒక ఆకాశ నిదర్శనం అనగా సూర్యచంద్రులకు గ్రహణం పట్టడం మరియు భూ నిదర్శనం తావూన్ వ్యాధి వ్యాప్తిని గూర్చి చాలా వివరముగా ఉపన్యసించారు.

ఆ తరువాత అధ్యక్షుల వారి అనుమతితో మొదటి రోజు యొక్క రెండవ సమావేశం ముగిసిపోయింది. ఆ తరువాత భారతదేశ సమయకాలం ప్రకారం సరిగ్గా సాయంత్రం 6:30 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జుమా ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం అయింది. అన్ని మస్జిద్‌లలో సామూహిక పరంగా పురుషులందరు హుజూర్ అన్వర్ గారి జుమా ప్రసంగాన్ని ఆలకించారు. ఇళ్ళలో కూడ పురుషులు, స్త్రీలు జుమా ప్రసంగాన్ని విన్నారు.

(తదుపరి భాగం తరువాత సంచికలో).

(12వ పేజి తరువాత చదువుము)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి ఇతరుల అభిప్రాయమును వ్యక్తపర్చిన వారిలో ఒక ప్రముఖ వ్యక్తి ఏంపోరియర్ మింగ్ కూడ ఉన్నారు. వారు 1573లో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని గూర్చి ఒక వంద చైనీస్ పదాలతో కూడిన హుజూర్ (స) గారి గొప్పతనాన్ని వర్ణిస్తూ ఒక పద్యాన్ని వ్రాసారు. ఆ పద్యం చైనాలోని సుమారు 2500ల మస్జిద్‌లలో ఇప్పటికి గలదు. దాని ఆంగ్ల అనువాదంను అక్కడ పొందుపర్చినారు.

బోస్టెన్ హెరల్డ్ పత్రికకు చెందిన 28 జూన్ 1907 నాటి సంచికలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చిత్రపటంతో పాటు హుజూర్ (అ) గారి ఇతర భవిష్యవాణులను గూర్చి కూడ ప్రచురించారు. వాటిలో భుకంపాలు, తోకచుక్కలు, సూర్య చంద్రులకు గ్రహణాలు, తావూన్ వంటివి గలవు. వాటి అన్నింటికి చెందిన పత్రికా ప్రతులను షోకేజ్‌లలో భద్రపరిచారు.

ప్రదర్శనలో ఒక ప్రధానమైన వస్తువు కియోస్క్. అందులో 160 వార్త పత్రికలను ప్రోగుచేయడమైనది. వరల్డ్ మ్యాప్‌కు చెందిన వివిధ భాగాలను ముట్టుకున్నచో ఈ పత్రిక ప్రతులు 60 ఇంచుల టీ.వి స్క్రీన్‌పై స్పష్టముగా కనిపిస్తుంటాయి. వాటిని స్పష్టముగా చదువుకోవచ్చును. ఆ పత్రికా ప్రతులన్ని 1902 నుండి 1909 మధ్య కాలానికి చెందినవే. అవి అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, స్కాట్‌లాండ్, మరియు భారతదేశానికి చెందిన వార్తపత్రికలలో ప్రచురించిన శీర్షికలు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రదర్శన శాలను సందర్శించు సమయంలోనే ఈ కియోస్క్‌ను ప్రారంభించారు. అదే విధముగా డాక్టర్ డ్యూయి ప్రస్తావన, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి భవిష్యవాణులు మరియు డాక్టర్ డ్యూయికి చెందిన భయంకరమైన మరణంను గూర్చిన అనేక ప్రాంతాలకు చెందిన వార్తపత్రికలను కూడ సందర్శించారు. వాటిలో అలస్కా, నెబ్రాస్కా, న్యూయార్క్, బోస్టెన్ వంటి దేశాలకు చెందిన పత్రికలు గలవు.

ప్రదర్శన శాలలో గోడలకు అమర్చిన ఒక టీ.వి స్క్రీన్‌పై హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విజయంను గూర్చిన 14 శీర్షికలు వాటంతట అవే ఒకదాని తరువాత మరొకటి వస్తుంటాయి. వివిధ దేశాలలో ప్రచురించబడిన వార్త పత్రికలు కొన్ని నిమిషాలలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విజయం, బలపర్చుడంను గూర్చిన ప్రకటనలు చేస్తుంటాయి.

ఒక టీ.వి స్క్రీన్‌పై 20 పత్రికలలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు డ్యూయికి ఇచ్చిన వాగ్వివాదాల చాలెంజ్‌లను గూర్చిన శీర్షికలు డిస్ప్లే కాసాగాయి. ఈ శీర్షికలు ఆ టీ.వి స్క్రీన్‌పై ఎవరు ఎలాంటి బటన్ నొక్కకున్నను, టచ్ చేయకున్నను వాటికి అవే మారుతుంటాయి. టీ.వి స్క్రీన్ ముందు చేతులు ఊపుతూ సైగలు చేసినచో తదుపరి శీర్షిక వస్తుంది. అలా కేవలం చేతితో సైగలు చేయడం వలన కూడ మీరు చూడవలసిన శీర్షికలు మీ ముందుకు వస్తాయి. వాటిని మీరు చూడవచ్చును.

మరొక టీ.వి స్క్రీన్‌పై చేతి సైగలతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు అల్లాహ్ తాలాను గూర్చి పేర్కొనబడిన బోధనలు మారుతూ ఉండడాన్ని మనం చూడవచ్చును. ఒక భాగంలో న్యూయార్క్ టైం "రివాల్ ప్రోఫెట్ " అనే శీర్షికతో ప్రచురించిన ఆ వాక్యాలు గలవు. వాటిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఎంతో గట్టిగా డ్యూయితో చేసిన చాలెంజ్ గలదు.

ఏ షోకేజ్‌లో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కోటును భద్రపర్చడం జరిగిందో ఆ షోకేజ్ గోడపై ఈ భవిష్యవాణిని లిఖించారు.

"చక్రవర్తులు నీ వస్త్రాల నుండి శుభములను అన్వేషించేదరు."

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారు ప్రదర్శనశాలను సందర్శిస్తూ డ్యూయి యొక్క వ్రాతలను చూసి ఇలా అన్నారు. మూసా కాలంలో ఫిర్ఔన్ శరీరాన్ని భద్రపర్చడం జరిగింది. దానిని మమ్మి అని పిలుస్తారు. నేడు (డ్యూయి) యొక్క ఆ వ్రాతలను భద్రపర్చి మీరు ఆ సంకేతలను భద్రపర్చినారు.

ప్రదర్శనశాలకు చెందిన ఒక భాగాన్ని ద్వితియ శక్తి అనే శీర్షికతో ఏర్పాటు చేశారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత అహ్మదియ్యా ఖిలాఫత్‌ల ద్వారా అహ్మదియ్యా జమాఅత్ అభివృద్ధి చెందుతున్న విధానాలను, మరోవైపు డ్యూయి మరియు అతని సమాజం ఉనికి పూర్తిగా నామరూపాలు లేకుండా అంతరించి పోవడాన్ని గూర్చి పొందుపరిచారు. ఆ షోకేజ్‌లో ఖలీఫాలకు చెందిన కొన్ని పుస్తకాలను కూడ అమర్చినారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఆ పుస్తకాలను చూసి ఇలా అన్నారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి మరియు ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మా గార్ల పుస్తకాలను కూడ ఇక్కడ అమర్చండి.

సూర్యచంద్ర గ్రహణాలను ఆధారం చేసుకొని పురాతన వార్త పత్రికల శీర్షికలను కూడ అమర్చినారు. 1895 నాటి వార్త పత్రికల కటింగ్‌లను చూసి హుజూర్ అన్వర్ గారు ఇలా అన్నారు. పశ్చిమ దేశాల వారి కొరకు 1895లో సూర్య చంద్ర గ్రహణాలు పట్టాయి. తూర్పు దేశాల వారి కోసం 1894లో సూర్య చంద్ర గ్రహణాలు పట్టాయి.

ప్రదర్శనశాల యొక్క చివరి భాగంలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దివ్యస్వప్నాలు " గులాం అహ్మద్ గారికి జై "ని స్క్రీన్‌పై చూపించడం జరిగింది. అదే విధముగా శుభములను కూడ బహిర్గతం చేశారు. హుజూర్ అన్వర్ గారు వాటిని చూసి ఇలా అన్నారు. " నా చేతిలో కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రెండు శుభప్రదమైన జ్ఞాపకాలున్నాయి. " హుజూర్ అన్వర్ గారు తమ చేతికి ధరించిన రెండు వంగరాలను చూపించారు. ఒకటి " అలైసల్లాహు బికాఫిన్ అబ్దుహు " మరొకటి " మౌలా బస్ " లు.

ఈ ప్రదర్శనశాలకు చెందిన పూర్తి ఏర్పాట్లను గౌ॥ అన్వర్ మహ్మూద్ ఖాన్, నేష్నల్ సెక్రటరీ తహ్‌రీకే జదీద్ గారు మరియు వారి బృందసభ్యులు చాలా కష్టపడి నిర్వహించారు. చివరిలో ఈ బృంద సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారితో ఫోటో తీయించుకునే భాగ్యాన్ని పొందారు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 08. Thursday, 02 MAR 2023 Issue No. 09.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

### (గత సంచిక తరువాత) హుజూర్ అన్వర్ గారి అమెరికా పర్యటన:–

ఈ రోజు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అమెరికాలోని పెద్ద పెద్ద నగరాలలో, ప్రతి రాష్ట్రములలో అహ్మదియ్య జమాఅతు స్థాపించబడింది. అమెరికాలో ప్రస్తుతం 58 ప్రాంతాలలో పటిష్టముగా జమాఅతు స్థాపించబడింది. 56 మస్జిదులు , 60 మిషను హౌజ్‌లున్నాయి. కొన్ని ప్రాంతాలలో ఎంతో విశాలమైన భవనాలను మరియు మస్జిద్‌లను నిర్మించడం జరిగింది. నూతన మస్జిద్‌లు మరియు మిషన్ హౌజ్‌ల నిర్మాణ ప్రక్రియా కూడ నేటికి కొనసాగుతూనే ఉన్నది.

ఈ అమెరికా 1920లో జమాఅతు అహ్మదియ్య ప్రప్రథమ ముబల్లిఘ్ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అనుచరులు హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ రజి గారిని తమ దేశంలో ప్రవేశించకుండా అడ్డుకున్నది. అంతేగాకా వారిని జైలులో బంధించింది. ఆ సమయంలోనే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా అన్నారు. “అమెరికా మనలను ఎన్నడు ఓడించలేదు. అమెరికాలో ఒకరోజు తప్పకుండా లా ఇలాహ్ ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ అనే నినాదం తప్పకుండామారు మ్రోగుతుంది.”

నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అమెరికా మొత్తంలో ప్రతి ప్రాంతంలో ప్రతి నగరంలో అహ్మదీయులు నివాసం ఉంటున్నారు. అమెరికాలోని అణువణువులో రాత్రింభవళ్ళు లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ అనే పిలుపు మారుమ్రోగుతుంది.

2020వ సంవత్సరం నాటికి అహ్మదియ్య జమాఅత్ స్థాపించబడి 100 సంవత్సరాలు పూర్తి అయినాయి. అమెరికా జమాఅత్ తన శతాబ్ధి ఉత్సావాలను జరుపుకొంటుంది. ఈ క్రమంలోనే జమాఅత్ అనేక కార్యక్రమాలను, వేడుకలను నిర్వహిస్తున్నారు.

జాన్ అలగ్జెండర్‌డ్యూయి యొక్క జాయిన్ నగరంలో మస్జిద్ ఫతహ్ అజీం యొక్క నిర్మాణం కూడ ఈ శతాబ్ధి ఉత్సవాలలోని ఒక ప్రధానమైన కార్యక్రమము. దీని ప్రారంభోత్సవం ఇన్షా అల్లాహుల్ అజీజ్ ఈ పర్యటనలోనే జరుగుతుంది. అప్పుడు దానిని గూర్చిన పూర్తి వివరాలు ప్రచురించడం జరుగుతుంది.

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పర్యటన జాయిన్ భూభాగం నుండి ప్రారంభమయ్యే ఈ పర్యటన ఎన్నో అసాధారణమైన శుభములను, విజయాలను కురిపించనున్నది. ఈ పర్యటన వలన లభించునట్టి అల్లాహ్ తాలా అనుగ్రహాలు అహ్మదియ్య జమాఅత్ అత్యద్భుతమైన ప్రగతి మరియు విజయాలతో కూడిన నూతన ద్వారాను తెరువబోతున్నాయి. జమాఅతు అహ్మదియ్య అమెరికా విజయవంతమైన ఒక నూతన శతాబ్ధంలోకి ప్రవేశించబోవుచున్నది. దీనినే బహిర్గతమవుచున్న దైవేచ్ఛగా చెప్పుకోవచ్చును.

#### 27 సెప్టెంబర్ 2022 (మంగళవారం)

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 5:50 నిమిషాలకు మస్జిద్ ఫతహ్ అజీంకు చేరుకొని ఫజర్ నమాజ్‌ను చదువించారు. నమాజ్‌ను చదువించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు. ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా అనేక కార్యాలయ అంశాలను పరిశీలించారు. తగిన సూచనలు ఇచ్చారు.

#### ప్రదర్శనల పర్యవేక్షణ:–

ఆ తరువాత కార్యక్రమం ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంటకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ ఫతహ్ అజీంకు అంటిపెట్టుకొని ఉన్నటు వంటి ప్రదర్శన శాలను పర్యవేక్షించారు. ఆ ప్రదర్శనను ఈ క్రింద పేర్కొనబడినట్లుగా 10 భాగాలలో విభజించారు.

అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లాం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, ఖుర్ఆన్ కరీం మరియు అనువాదాలు, ఇమాం మహ్ది (అ) ను గూర్చి వివిధ మతాల వారి అభిప్రాయాలు, భవిష్యవాణులు., హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానాలు మరియు సంకేతాలు. డాక్టర్ అలగ్జెండర్ డ్యూయి తీవ్రమైన ఇస్లాం శత్రువు మరియు అతనికి ఇస్లాం పట్ల ఉన్నటు వంటి శత్రుత్వం. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వివేకవంతమైన సమాధానాలు, మరియు వాగ్వివాదాల కోసం ఆహ్వానం. డాక్టర్ డ్యూయి కి చెందిన అభివృద్ధి మరియు గుణపాఠం. ఫతహ్ అజీం యొక్క కొనసాగుచున్న ప్రయాణం.

ఈ మొత్తం పది శీర్షికలను విద్యుత్ అలంకరణలతో ప్రతి భాగాన్ని ఒక పెద్ద టీ.వి స్క్రీన్‌పై వీడియో లూపింగ్ ద్వారా కనిపించేటట్లు అమర్చినారు. ప్రతి భాగంలో టీ.వి స్క్రీన్ క్రింద గాజుతో కూడిన ఒక షోకేజులో ఆ భాగానికి చెందిన శీర్షికలను గూర్చి తగిన వ్యాసాలను, ఆధారాలను అమర్చినారు.

ఈ ప్రదర్శనలో ప్రదర్శించిన ప్రత్యేక సామాగ్రిలో డాక్టర్ డ్యూయికి చెందిన 100 సంవత్సరాల పురాతన ఆధారాలు, ఫోటోలు, రియూయూ ఆఫ్ రిలీజియన్‌కు చెందిన ప్రారంభ సంచికలను కూడ అందుబాటులోకి తీసుకవచ్చారు. వాటిలో డాక్టర్ డ్యూయితో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన చాలెంజ్‌లను గూర్చి, అతని వినాశనంను గూర్చి చేసిన భవిష్యవాణులు గలవు. ఈ సంచికలు 1902, 1905, 1907వ సంవత్సరాలకు చెందినవి.

డాక్టరు డ్యూయికి చెందిన పత్రిక లీవ్స్ ఆఫ్ హీలింగ్ కు చెందిన కొన్ని సంచికలను కూడ అందుబాటులోకి తీసుకరావడం జరిగింది. వాటిలో అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి దూర్భషలాడినాడు. ఈ సంచికలను అక్కడ అందుబాటులోకి తీసుకరావడానికి గల కారణమేమనగా, డాక్టర్ డ్యూయిలో ఎంతటి ఈర్ష్య, రాగద్వేషాలకు వ్యతిరేకముగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు దుఆలను మాత్రమే ఆయుధాలుగా ఉపయోగించారు.

1902 మరియు 1903 నాటి అసలైన వార్త పత్రికలను కూడ ఆ ప్రదర్శన శాలలో ఏర్పాటు చేయడమైనది. ఆ వార్త పత్రికలలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఫోటో తో పాటు వారు (అ) డ్యూయిని ఉద్దేశించి చేసిన చాలెంజ్‌ను గూర్చి కూడ ప్రచురించబడింది. ఆయా పత్రికలలో లైబ్రేరి డైజెస్ట్‌తో పాటు మరో మూడు వార్త పత్రికలు ఉన్నాయి.

వార్త పత్రిక బోస్టన్ హెరల్డ్‌కు చెందిన పుటను పెద్ద సైజ్‌లో అనగా 5×7 ఫీట్ల సైజ్‌లో గోడకు అతికించడం జరిగింది. దాని శీర్షిక (హెడ్‌లైన్) ఈ విధముగా గలదు. “ మిర్జా గులాం అహ్మద్ ఇజ్ గ్రేట్ ” హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సెక్షన్‌లో హుజూర్ అలైహిస్సలాం గారి ఒక కోటును కూడ గాజు షోకేస్‌లో అమర్చడం జరిగింది.దానిని హుజూర్ (అ) గారు పదే పదే ధరించేవారు. (11వ పేజిలో చదవండి)

### పుత్రోత్సవం:–

**ముహమ్మద్ పాషా**, ముబల్లిఘ్ సిల్‌సిలా (జమాఅత్ అహ్మదియ్య అహ్‌రూడ్, తమిళనాడు రాష్ట్రం) గారికి అల్లాహ్ తాలా 21 ఫిబ్రవరి 2022వ తేదిన ఒక కుమారుడిని అనుగ్రహించాడు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఆ కుమారునికి **“హమ్జా అయాన్** ” అని నామకరణం చేశారు. ఈ పసికుమారుడు వఖ్ఫేనౌ బాలుడు. ఈ బాలుడి ఆయురారోగ్యముల కొరకు, ధార్మిక, ప్రాపంచిక అభ్యున్నతి కొరకు బదర్ పాఠకులు దుఆలు చేయగలరని విన్నపం.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz